
# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 21-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:101 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.

## హన్మకొండ కోర్టుకు బాంబు బెదిరింపు...


- హన్మకొండ, వరంగల్ జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపు
- డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన దుండగుడు
- బాంబు స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు



జూన్20,(నిజం చెపుతాం) హన్మకొండ, వరంగల్ జిల్లా న్యాయస్థానాలకు శుక్రవారం బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తి ఒకరు నేరుగా డయల్ 100కు ఫోన్ చేసి కోర్టు ప్రాంగణాల్లో బాంబులు అమర్చినట్లు చెప్పడంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే కోర్టు సిబ్బంది ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు.వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి జిల్లా కోర్టుల ప్రాంగణాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో కోర్టు కార్యకలాపాలకు కొంతసేపు అంతరాయం కలిగింది. న్యాయవాదులు, కోర్టు పనుల నిమిత్తం వచ్చిన వారు, కోర్టు సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. ఇటీవలి కాలంలో ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ రావడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

## పవన్ కల్యాణ్ కనిపించడం లేదు

- పవన్ కల్యాణ్ కనబడుటలేదంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శన
- కూటమి నాయకుల గెలుపు మాయ అని వ్యాఖ్య
- బాలకృష్ణది గెలుపే కాదు: యాంకర్ శ్యామల
- హిందూపురం అభివృద్ధిని బాలకృష్ణ పట్టించుకోవడం లేదని విమర్శ


2

జూన్20,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ అధికార ప్రతినిధి, ప్రముఖ యాంకర్ శ్యామల తాజాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పవన్ కల్యాణ్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, బాలకృష్ణ తన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు.శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న శ్యామల, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై తన నిరసనను వినూత్నంగా తెలిపారు. “డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?” అని రాసి ఉన్న ప్లకార్డును ఆమె ప్రదర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అంశాలపై గళమెత్తిన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్...


## మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ..

**తెలంగాణలో 12 మంది ఛత్తీస్‌గఢ్ మావోల లొంగుబాటు**

- లొంగిపోయిన వారిలో ఇద్దరు డివిజనల్ కమిటీ సభ్యులు
- తెలంగాణ పోలీసుల 'ఆపరేషన్ చేయూత'తో ఫలితాలు
- ఈ ఏడాది కొత్తగూడెం జిల్లాలో 294 మంది మావోయిస్టుల లొంగుబాటు


02

దేశంలో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గుముఖం డుతున్నాయనడానికి నిదర్శనంగా, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నిషేధిత సీపీఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన 12 మంది సభ్యులు తెలంగాణలో లొంగిపోయారు. ఈ ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ఎదుట వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. ఈ పరిణామం మావోయిస్టు పార్టీలో అంతర్గత సంక్షోభాన్ని, హింసాత్మక మార్గం వీడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని సూచిస్తోంది.లొంగిపోయిన వారిలో ఇద్దరు డివిజనల్ కమిటీ సభ్యులు (డీసీఎంలు), నలుగురు ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎంలు) ఉండటం గమనార్హం.


2

## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు

- ఆంగ్లం వలసవాద బానిసత్వానికి చిహ్నమన్న అమిత్ షా
- కొన్నాళ్లకు ప్రజలే ఆంగ్లాన్ని తిరస్కరిస్తారని జోస్యం
- స్థానిక భాషలతోనే భారతీయ సంస్కృతి, వారసత్వాలకు గుర్తింపు అని వ్యాఖ్య
- ఆంగ్ల భాషను వలసవాద బానిసత్వానికి ప్రతీకగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు
- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

హైదరాబాద్,జూన్20,(నిజం చెపుతాం) ఆంగ్ల భాషను వలసవాద బానిసత్వానికి ప్రతీకగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇంగ్లీష్ మాట్లాడేవారే సిగ్గుపడే పరిస్థితి వస్తుందని, ప్రజలే ఆ భాషను తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతి, వారసత్వాలకు స్థానిక భాషలే నిజమైన గుర్తింపునిస్తాయని, విదేశీ భాషల స్థానాన్ని అవి భర్తీ చేయాలని ఆకాంక్షించారు.నిన్న ఢిల్లీలో ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహెూత్రి హిందీలో రచించిన 'మై బూంద్ హూ.. ఖుద్ సాగర్ హూ' (నేను నీటి బిందువునే కాదు.. సముద్రాన్ని కూడా) అనే పుస్తకావిష్కరణ సభలో అమిత్ షా ప్రసంగించారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్లస్టర్ బాంబు ప్రయోగం..

- ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడిలో క్లస్టర్ బాంబుల వినియోగం
- సాధారణ పౌరులకు తీవ్ర ముప్పు కలిగించే ఆయుధాలుగా గుర్తింపు
- గాలిలోనే పేలి, అనేక చిన్న బాంబులను వెదజల్లే క్షిపణులు


2

## అవినీతి అధికారిని విధుల్లోకి ఎలా అనుమతిస్తాం?

- అవినీతి కేసులో దోషిగా తేలిన అధికారి నిర్దోషి అని తేలేవరకు విధుల్లోకి చేరకూడదన్న సుప్రీంకోర్టు
- ఇలాంటి వారిని విధుల్లోకి అనుమతిస్తే ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని వ్యాఖ్య


2

## పోలవరం సామర్థ్యం పెంచడంతో ముంపు పెరుగుతోంది

- పోలవరం ప్రాజెక్టు నిర్వహణను ఉమ్మడి ఏపీలోనే వ్యతిరేకించామన్న కవిత
- తెలంగాణకు చెందిన 7 మండలాలను ఏపీకి అన్యాయంగా అప్పగించారని ఆరోపణ
- పోలవరం సామర్థ్యం పెంచడంతో ముంపు పెరుగుతోందని ఆందోళన
- ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్
- జూన్ 25న ప్రధాని సమావేశంలో ఈ విషయం ప్రకటించాలని విజ్ఞప్తి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,జూన్20,(నిజం చెపుతాం) పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురవుతున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించ తలపెట్టిన 'ప్రగతి ఎజెండా' సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేయాలని ఆమె కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడే తాము వ్యతిరేకించామని కవిత గుర్తుచేశారు. అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రాజెక్టును ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించిందని ఆమె అన్నారు.”2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి తెలంగాణకు చెందిన ఏడు మండలాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించారు. దీంతోపాటు 460 మెగావాట్ల సామర్థ్యం ఉన్న లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును కూడా ఏపీకే ఇచ్చేశారు” అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో పోరాటం చేశామని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని 36 లక్షల క్యూసెక్కుల నుంచి 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడం వల్ల ముంపు సమస్య తీవ్రమవుతోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కిచెప్పారు.

## నేడు విశాఖకు రానున్న మోదీ...



2

- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు విశాఖకు మోదీ
- భువనేశ్వర్ నుంచి ప్రధాని రాక
- ఆర్కే బీచ్‌లో యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని

## కెనడాలో భారతీయ విద్యార్థిని మృతి


2

- ఢిల్లీకి చెందిన తాన్యా త్యాగిగా గుర్తింపు
- కాల్గరీ వర్సిటీలో చదువుకుంటున్న యువతి
- ఆమె మరణానికి తెలియరాని కారణాలు
- తాన్యా కుటుంబానికి అండగా ఉంటామన్న భారత కాన్సులేట్

# అవినీతి అధికారిని విధుల్లోకి ఎలా అనుమతిస్తాం?: సుప్రీంకోర్టు ప్రశ్న

అవినీతి కేసులో దోషిగా నిర్ధారణ అయిన ప్రభుత్వ అధికారి, ఆ కేసు నుంచి పూర్తిగా నిర్దోషిగా బయటపడే వరకు తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి అవినీతి అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. లంచం తీసుకున్న కేసులో దోషిగా తేలిన ఒక రైల్వే ఇన్‌స్పెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది."అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిని తిరిగి ఉద్యోగంలో చేరేందుకు ఎందుకు అనుమతించాలి?" అని ధర్మాసనం ప్రశ్నించింది. "ఒకవేళ దోషిగా తేలిన అధికారిని సర్వీసులో కొనసాగనిస్తే, అది వ్యవస్థ పునాదులనే బలహీనపరుస్తుంది. నిజాయితీపరులైన అధికారులను అవమానించడమే అవుతుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించింది.వివరాల్లోకి వెళితే, గుజరాత్‌లోని విచారణ కోర్టులో లంచం కేసులో దోషిగా తేలిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు చెందిన ఒక ఇన్‌స్పెక్టర్, తన శిక్షపై స్టే విధించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంతకుముందు గుజరాత్ హైకోర్టు ఆయనకు విధించిన జైలు శిక్షను సస్పెండ్ చేసి, బెయిల్ మంజూరు చేసినప్పటికీ, శిక్షను రద్దు చేయడానికి నిరాకరించింది.పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది నితిన్ కుమార్ సిన్హా, విచారణ కోర్టు తన క్లయింట్‌ను దోషిగా నిర్ధారించి, రెండేళ్ల జైలు శిక్ష విధించడంలో పొరపాటు చేసిందని తెలిపారు. తన క్లయింట్ లంచం డిమాండ్ చేశారని లేదా అంగీకరించారనే ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు. అందువల్ల, శిక్షపై స్టే విధించి, తన క్లయింట్‌ను తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.అయితే, 'కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసును ఉటంకిస్తూ ధర్మాసనం, "కేవలం ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ పెండింగ్‌లో ఉందన్న కారణంతో శిక్ష పడిన అధికారిని సర్వీసులో కొనసాగించడానికి అనుమతించలేము. అలాంటి ప్రభుత్వ సేవకులను ప్రభుత్వ పదవిలో కొనసాగించడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుంది" అని స్పష్టం చేసింది. అనంతరం, కోర్టు సదరు ఇన్‌స్పెక్టర్ పిటిషన్‌ను కొట్టివేసింది.'కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తుచేసింది. "ఒక ప్రభుత్వోద్యోగి న్యాయస్థానం నిర్వహించిన విచారణ ప్రక్రియ అనంతరం అవినీతికి పాల్పడినట్లు తేలినప్పుడు, ఉన్నత న్యాయస్థానం అతడిని నిర్దోషిగా ప్రకటించే వరకు అతడిని అవినీతిపరుడిగానే పరిగణించాలి" అని ఆ కేసులో సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని ధర్మాసనం నొక్కి చెప్పింది.

# కెనడాలో భారతీయ విద్యార్థిని మృతి

కెనడాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉన్నత విద్య కోసం వెళ్లిన ఓ భారతీయ విద్యార్థిని అక్కడ మరణించారు. అయితే, ఆమె మృతికి దారితీసిన స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ దురదృష్టకర సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.మృతురాలిని ఢిల్లీకి చెందిన తాన్యా త్యాగిగా గుర్తించారు. ఆమె కెనడాలోని కాల్గరీ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారు. తాన్యా త్యాగి నిన్న చనిపోయినట్లు వాంకోవర్‌లోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. విద్యార్థిని మరణవార్త తెలియగానే అధికారులు స్పందించారు.ఈ ఘటన పట్ల కాన్సులేట్ అధికారులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తాన్యా త్యాగి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. అయతే, తాన్యా మృతికి దారితీసిన పరిస్థితులు, కచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతోందని కాన్సులేట్ వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఇజ్రాయెల్ దెబ్బకు ఇరాన్‌లో సంక్షోభం...

ఇరాన్ ప్రస్తుతం పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఒకవైపు ఇజ్రాయెల్ నుంచి క్షిపణుల దాడులు, మరోవైపు అమెరికా నుంచి పొంచి ఉన్న ముప్పు ఆందోళన కలిగిస్తుండగా, దేశంలోని వేర్పాటువాద శక్తులు కూడా బలపడుతున్నాయి. ఇరాన్ బలహీనపడుతోందన్న సంకేతాల నేపథ్యంలో, ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని ఇరాన్, పాకిస్థాన్‌లలోని మిలిటెంట్ గ్రూపులు ప్రయత్నిస్తున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.ఇరాన్‌లోని పరిణామాలు కేవలం ఆ దేశానికే పరిమితం కాకుండా, పొరుగున ఉన్న పాకిస్థాన్‌కు కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్ బలహీనపడితే, ఆ ప్రభావం తమ దేశంపై తీవ్రంగా ఉంటుందని పాకిస్థాన్ ఆందోళన చెందుతోంది. ముఖ్యంగా, ఇరాన్‌లో సుప్రీం లీడర్ ఖమేనీ ప్రభుత్వం కూలిపోతే బలూచిస్థాన్ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని పాకిస్థాన్ భావిస్తోంది. ఈ అంశాన్ని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది.పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్‌తో పాటు, ఇరాన్ సరిహద్దుల్లోని సిస్థాన్, బలూచిస్థాన్ప్రావిన్స్‌లోనూ బలూచ్ ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. ఇరాన్ ప్రభుత్వం వీరిపై అణచివేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపణలున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రెండు ప్రాంతాల్లోని బలూచ్ ప్రజలు ఏకమై, ప్రత్యేక బలోచిస్థాన్ కోసం తమ పోరాటాన్ని తీవ్రతరం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఇప్పటికే పాకిస్థాన్ సైన్యంపై దాడులను పెంచింది. గతంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్ ఘటనలో కూడా ఈ సంస్థ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయిజైష్ అల్ అదిల్ఇరాన్, పాకిస్థాన్ దేశాలకు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ సంస్థ మరో తలనొప్పిగా మారింది. ఇది ఇరాన్‌కు చెందిన వేర్పాటువాద సంస్థ అయినప్పటికీ, ఇందులో అధికశాతం బలూచ్ సభ్యులు ఉండటంతో దీని కార్యకలాపాలు పాకిస్థాన్‌ను కూడా కలవరపెడుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు

# మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ.. తెలంగాణలో 12 మంది ఛత్తీస్‌గఢ్ మావోల లొంగుబాటు

దేశంలో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గుముఖం పడుతున్నాయనడానికి నిదర్శనంగా, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నిషేధిత సీపీఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన 12 మంది సభ్యులు తెలంగాణలో లొంగిపోయారు. ఈ ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ఎదుట వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. ఈ పరిణామం మావోయిస్టు పార్టీలో అంతర్గత సంక్షోభాన్ని, హింసాత్మక మార్గం వీడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని సూచిస్తోంది.లొంగిపోయిన వారిలో ఇద్దరు డివిజనల్ కమిటీ సభ్యులు (డీసీఎంలు), నలుగురు ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎంలు) ఉండటం గమనార్హం. వీరితో పాటు పార్టీ మిలీషియా, రాజకీయ విభాగం, విప్లవ ప్రజా కమిటీలకు చెందిన ఇద్దరేసి సభ్యులు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. 2025 సంవత్సరంలో మావోయిస్టుల లొంగుబాట్లు గణనీయంగా పెరిగాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఈ ఏడాది ఇప్పటివరకు 294 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో చాలామంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే కావడం ఈ ప్రాంతం మావోయిస్టులకు కీలకమైన కారిడార్‌గా ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోందని ఓ పోలీసు అధికారి తెలిపారు.తెలంగాణ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమం వల్లే ఈ లొంగుబాట్లు సాధ్యమవుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమం కింద లొంగిపోయిన మావోయిస్టులకు ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సమాజంలో పునరేకీకరణకు అవసరమైన తోడ్పాటు అందిస్తున్నారు. భావజాలపరమైన విసుగు, అజ్ఞాతవాసంతో అలసిపోవడం, కుటుంబ సభ్యులతో తిరిగి కలవాలనే బలమైన కోరిక వంటి కారణాలతో పాటు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, జీవనోపాధి పథకాలు కూడా తమను లొంగిపోయేలా ప్రోత్సహించాయని లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించినట్టు పోలీసు అధికారులు తెలిపారు.లొంగిపోయిన 12 మందికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ. 25,000 అందించారు. సంస్థలో వారి హోదా, గతంలో నిర్వహించిన పాత్ర ఆధారంగా తదుపరి సహాయం అందించనున్నట్టు సమాచారం. ఇద్దరు సీనియర్ డివిజనల్ స్థాయి నాయకులు లొంగిపోవడం ద్వారా పార్టీ నాయకత్వంలో బలహీనతలు బయటపడ్డాయని, అనుభవజ్ఞులైన కార్యకర్తలను కోల్పోవడం వల్ల సంస్థ వ్యూహాత్మక సామర్థ్యాలు దెబ్బతింటాయని, క్షేత్రస్థాయి కేడర్ నైతికంగా దెబ్బతింటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.దేశవ్యాప్త లొంగుబాట్లు.. భవిష్యత్ పరిణామాలు దేశవ్యాప్తంగా 2025లో ఇప్పటివరకు మొత్తం 1,260 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారని, వీరిలో 566 మంది తెలంగాణలోనే లొంగిపోయారని భద్రతా ఏజెన్సీలు వెల్లడించాయి. ఈ పరిణామాలు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం దిశగా సానుకూల మార్పునకు సంకేతమని వారు అభిప్రాయపడుతున్నారు.అంతర్రాష్ట్ర సరిహద్దులో వ్యూహాత్మకంగా కీలకమైన భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా మావోయిస్టులను హింసామార్గం నుంచి దూరం చేసే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు కేంద్రంగా మారింది. స్థానిక సమాజాల మద్దతుతో పోలీసులు, మిగిలిన సాయుధ దళాలపై ఒత్తిడి కొనసాగిస్తూనే లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నారు. తాజా పరిణామం కేవలం భద్రతాపరమైన విజయమే కాకుండా, ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పిస్తుందని చెప్పవచ్చు.

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్లస్టర్ బాంబు ప్రయోగం.. ఇంతకీ ఏంటీ క్లస్టర్ బాంబు?

ఇజ్రాయెల్‌పై ఇరాన్ నిన్న క్లస్టర్ బాంబులతో దాడి చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇరాన్ క్లస్టర్ బాంబులతో తమపై దాడిచేసిందని ఇజ్రాయెల్ కూడా ఆరోపించింది. దాడుల్లో భాగంగా ఇరాన్ ప్రయోగించిన ఒక క్షిపణిలో క్లస్టర్ బాంబు వార్‌హెడ్ ఉందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ధ్రువీకరించింది. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటువంటి ఆయుధాలను ఉపయోగించడం ఇదే మొదటిసారని నివేదికలు తెలుపుతున్నాయి.క్లస్టర్ బాంబు అంటే ఏమిటి? క్లస్టర్ బాంబు అనేది ఒక విస్తారమైన ప్రాంతంలో అనేక చిన్న బాంబులను (వీటిని 'సబ్‌మ్యునిషన్స్' లేదా ఉప ఆయుధాలు అని కూడా అంటారు) విడుదల చేయడానికి రూపొందించిన ఆయుధం. ఇది ఒకే పెద్ద పేలుడుకు బదులుగా, గాలిలోనే ఎక్కువ ఎత్తులో తెరుచుకుని, లక్షిత ప్రదేశం అంతటా అనేక చిన్న పేలుడు పదార్థాలను వెదజల్లుతుంది.ఇరాన్ దాడిలో క్షిపణి వార్‌హెడ్ భూమికి సుమారు ఏడు కిలోమీటర్ల ఎత్తులో పేలిందని, దీనివల్ల మధ్య ఇజ్రాయెల్‌లో ఎనిమిది కిలోమీటర్ల వ్యాసార్థంలో దాదాపు 20 సబ్‌మ్యునిషన్స్ చెల్లాచెదురుగా పడ్డాయని ఇజ్రాయెల్ సైన్యం ఆరోపించింది. ఈ సబ్‌మ్యునిషన్స్‌కు నిర్దేశిత లక్ష్యం ఉండదు, అవి స్వయంగా కదలలేవు. అవి కేవలం భూమిపై పడి, తాకిన వెంటనే పేలేలా రూపొందిస్తారు.క్లస్టర్ బాంబులు ఎందుకు వివాదాస్పదం?వీటి విచక్షణారహిత స్వభావం, పేలకుండా మిగిలిపోయే అవకాశం ఉన్నందున క్లస్టర్ బాంబులు వివాదాస్పదంగా మారాయి. చాలా సబ్‌మ్యునిషన్స్ భూమిపై పడిన వెంటనే పేలకపోవడం వల్ల, అవి క్రియాశీలంగా ఉండి, తెలియకుండా వాటి దగ్గరకు వచ్చే లేదా వాటిని తాకిన సాధారణ పౌరులకు తీవ్ర ప్రమాదం కలిగిస్తాయి."ఇవి విస్తృత ప్రాంతంలో విధ్వంసం సృష్టించే దారుణమైన ఆయుధాలు, ముఖ్యంగా జనావాస ప్రాంతాల్లో ఉపయోగిస్తే పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. సంఘర్షణల తర్వాత మిగిలిపోయే పేలని ఆయుధాల సమస్యను ఇవి మరింత జటిలం చేస్తాయి" అని ఆయుధ నియంత్రణ సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ తెలిపారు.ఇరాన్ వల్ల కలిగిన నష్టం ఏమిటి? ఇరాన్ క్షిపణి నుంచి వెలువడిన సబ్‌మ్యునిషన్స్‌లో ఒకటి మధ్య ఇజ్రాయెల్‌లోని అజోర్ పట్టణంలో ఒక ఇంటిపై పడిందని, దీనివల్ల ఆస్తి నష్టం జరిగిందని 'ది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్' నివేదించింది. అయితే ప్రాణనష్టం గురించి ఎటువంటి సమాచారం లేదుఈ ఘటన అనంతరం ఇజ్రాయెల్ హోమ్ ఫ్రంట్ కమాండ్ ఎక్స్ ద్వారా ప్రజలకు భద్రతా సూచనలు జారీ చేసింది. "ఈ ఉదయం మేము ఒక క్షిపణి దాడిని ఎదుర్కొన్నాం, ఇది సాపేక్షంగా విస్తృత ప్రాంతంలో చిన్న ఆయుధాలను వెదజల్లే సామర్థ్యం కలిగి ఉంది. కొన్ని ఆయుధాలు భూమిపై పడి పేలకుండా ఉండిపోయే అవకాశం ఉంది. కింద పడిన వస్తువులను లేదా అనుమానాస్పద వస్తువులను తాకవద్దు.

# పవన్ కల్యాణ్ కనిపించడం లేదు... బాలకృష్ణది గెలుపే కాదు: యాంకర్ శ్యామల

శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న శ్యామల, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై తన నిరసనను వినూత్నంగా తెలిపారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?" అని రాసి ఉన్న ప్లకార్డును ఆమె ప్రదర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అంశాలపై గళమెత్తిన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్యకు రావడం లేదని శ్యామల విమర్శించారు. ఆయన ఎక్కడున్నారో చెప్పాలంటూ నిలదీశారు. ఈ వ్యాఖ్యలు, ప్లకార్డు ప్రదర్శన ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. బాలకృష్ణపైనా శ్యామల ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో కూటమి నాయకులది గెలుపు కానే కాదు.. అదంతా మాయ" అని ఆమె అన్నారు. హిందూపురంలోని ఒక పోలింగ్ కేంద్రంలో వైసీపీకి కేవలం ఒక్క ఓటు మాత్రమే రావడం బాలకృష్ణ గెలుపు ఎంత కృత్రిమమో తెలియజేస్తోందని ఆమె ఆరోపించారు. "బాలకృష్ణది అసలు గెలుపే కాదు" అని శ్యామల స్పష్టం చేశారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ హిందూపురంలో అభివృద్ధి మాత్రం జరగలేదని ఆమె దుయ్యబట్టారు. "హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల కేవలం బోర్డుకే పరిమితమైంది, క్లాసులు జరిగే పరిస్థితి లేదు" అని తెలిపారు. బాలకృష్ణ ఎక్కువగా సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉంటూ, ఆరు నెలలకు ఒకసారి మాత్రమే హిందూపురం వస్తారని, నియోజకవర్గ సమస్యలను పట్టించుకోరని శ్యామల ఆరోపించారు.

# ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు: అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

ఆంగ్ల భాషను వలసవాద బానిసత్వానికి ప్రతీకగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇంగ్లీష్ మాట్లాడేవారే సిగ్గుపడే పరిస్థితి వస్తుందని, ప్రజలే ఆ భాషను తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతి, వారసత్వాలకు స్థానిక భాషలే నిజమైన గుర్తింపునిస్తాయని, విదేశీ భాషల స్థానాన్ని అవి భర్తీ చేయాలని ఆకాంక్షించారు.నిన్న ఢిల్లీలో ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి హిందీలో రచించిన 'మై బూంద్ హూ.. ఖుద్ సాగర్ హూ' (నేను నీటి బిందువునే కాదు.. సముద్రాన్ని కూడా) అనే పుస్తకావిష్కరణ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి, సంస్కృతికి, చరిత్రకు, మతానికి సంబంధించిన విషయాలను అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరిపోదని అన్నారు. అసంపూర్ణమైన విదేశీ భాషలతో 'సంపూర్ణ భారతం' అనే భావనను ఊహించలేమని ఆయన స్పష్టం చేశారు.స్థానిక భారతీయ భాషలే దేశ ఉనికికి కీలకమని నొక్కిచెప్పిన అమిత్ షా, ఆంగ్లం మాట్లాడే వారు త్వరలోనే ఇబ్బందిపడే సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆంగ్లాన్ని వలసవాద బానిసత్వపు గుర్తుగా భావించి, దాన్ని వదిలించుకుంటారని ఆయన జోస్యం చెప్పారు.కాగా, హిందీని బలవంతంగా రుద్దడాన్ని, నూతన విద్యావిధానంలో భాగంగా ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని (స్థానిక భాష, ఆంగ్లం, హిందీ) తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం సహా కొన్ని విపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# నేడు విశాఖకు రానున్న మోదీ...

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనే నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు విశాఖపట్నం రానున్నారు. రేపు విశాఖలోని ఆర్కే బీచ్‌లో జరగనున్న యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.వివరాల్లోకి వెళితే, ప్రధాని మోదీ ఈ సాయంత్రం ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి, సాయంత్రం 6.40 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలోని ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, పలువురు పార్లమెంట్ సభ్యులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. రాత్రికి ప్రధాని తూర్పు నౌకాదళ అతిథి గృహంలో బస చేయనున్నారు.రేపు ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. ఉదయం 6.25 గంటలకు రోడ్డు మార్గంలో ఆర్కే బీచ్‌కు చేరుకుని... ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకు యోగా విన్యాసాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ భారీ యోగా ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం మోదీ ప్రసంగిస్తారు.యోగా కార్యక్రమం పూర్తయిన తర్వాత, ఉదయం 7.50 గంటలకు ప్రధాని ఆర్కే బీచ్ నుంచి బయలుదేరి ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ఉదయం 8.15 నుంచి 11.15 గంటల వరకు పలు కార్యక్రమాలను ప్రధాని కోసం రిజర్వ్ చేసి ఉంచారు. అనంతరం ఉదయం 11.25 గంటలకు ఐఎన్ఎస్ పరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్‌లో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, 11.50 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

## సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ ఘన సన్మానం





సంస్థాన్ నారాయణపురం,జూన్20,(నిజం చెపుతాం): సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సింగం కృష్ణ,కమిటీ సభ్యులకు ఆయన ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతికి,నిజాయితీకి,అవినీతిపై పోరాటం చేస్తూ ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నారని ఆయన జర్నలిస్టుల సేవల గురించి చెప్పుకొచ్చారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మునుముందు ఎన్నో ప్రజా శ్రేయస్కార కార్యక్రమాలను చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు సింగం కృష్ణ,గౌరవ అధ్యక్షులు రేవనపల్లి రాములు,ఉపాధ్యక్షులు:చిలుకూరి శ్రీనివాస్,చిలువేరు జంగయ్య,గజం శ్రావణ్,ప్రధాన కార్యదర్శి బోయ అనిల్ కుమార్, కోశాధికారి: సోమనబోయిన కృష్ణకుమార్,కార్యదర్శులు:రాచకొండ లింగస్వామి ఉప్మాగుల గిరి గౌడ్,సభ్యులు చిలువేరు సైదులు,దువ్వ నవీన్,చిలక రాజు లింగస్వామి,చిలువేరు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిలో అధికారులు హెచ్చరిక బోర్డుని ఏర్పాటు

**- అక్రమణకు గురి అయిన డిండి అంగడి బజారులో ఇంజన్ బావి.**

**- విచారణ చేపట్టిన డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్**



డిండి, జూన్20, నిజంచెపుతాం :డిండి పట్టణంలో అంగడి బజారులో హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారి కి అంచున ఉన్న ఇంజన్ బావికి సంబంధించిన గ్రామ కంఠం భూమిలో అధికారులు గురువారం హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేశారు. సంవత్సరాల తరబడి పట్టణవాసులకు మంచినీటి నీ అందించిన ఇంజన్ బావి స్థలాన్ని కొందరు ఆక్రమించాలని చూసారని, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్ ఇంజన్ బావి ని సందర్శించి ,బావికి హద్దులు ఏర్పరిచి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయమని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ అధికారులు గురువారము సంబంధిత స్థలము గ్రామపంచాయతీకి చెందినదిగా, ఇట్టి స్థలము ను ఎవరైనా ఆక్రమించినచో చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేశారు.

## సంస్థాన్ నారాయణపురం ఎస్ ఐ,ఎంపీడీవో ని కలిసిన సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

**-నూతనంగా ఏర్పడ్డ కమిటీకి సహకరించాలని కోరిన సంస్థాన్ ప్రెస్ క్లబ్ కమిటీ**





సంస్థాన్ నారాయణపురం,జూన్20,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన సంస్థాన్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు సింగం కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మండల ఎస్సై,జె. జగన్,ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో),ప్రమోద్ కుమార్,ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు స్థానిక సమస్యలపై,ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రెస్ ను ఆహ్వానించే క్రమంలో తమను కూడా ఆహ్వానించాలని వారికి తెలియజేయడం జరిగింది.మండల అభివృద్ధి విషయాల పైన స్థానిక సమస్యల పైన తమ పత్రికల ద్వారా నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధి గా ఉంటూ వాస్తవాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఉంటామని వారికి తెలియజేశారు.దీనికి స్థానిక ఎస్సై,ఎంపీడీవో స్పందిస్తూ ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్న సంస్థాన్ ప్రెస్ క్లబ్ కమిటీకి సమాచారం తెలియజేస్తామని వారు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు తెలియజేసే విధంగా వార్తలు రాయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## ధాతలు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కి బెంచిలు అందించగలరు : భూక్య సంతోష్ నాయక్.



తుర్కపల్లి, జూన్ 20(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ బద్దు తండా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి,అక్కడ ఉన్న పరిస్థితులను చూసి..వారు మాట్లాడుతూ భద్దు తండా గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలు చదువుతున్నారని,అట్టి పిల్లలకు సరైన సౌకర్యాలు లేవుని,ఎవరైనా దాతలు ఉంటే పిల్లలకు కూర్చోవడానికి బెంచీలు ఆట వస్తువులు డొనేట్ చేయగలరాని దాతలను కోరారు.దాతలు ప్రభుత్వ పాఠశాలలు దత్తత తీసుకొని అభివృద్ధి చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్, అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిని కలిసిన మంగ శ్రీనివాస్



ఆత్మకూర్(ఎం) జూన్ 20(నిజం చెపుతాం) ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగ శ్రీనివాస్ ఈ సందర్బంగా మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల ప్రజలు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందజేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నందుకు వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ డిండి మండల సంకల్ప సభ



డిండి జూన్ 20 నిజంచెపుతాం:కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీగారి నాయకత్వంలో 11 సంవత్సరాల పరిపాలనలో భారత దేశం అభివృద్ధి,సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ డిండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సింకారు సైదా జీ అధ్యక్షతన మండల సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధి గా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూ నాయక్ గారు హాజరై మాట్లాడుతూ మోడీగారి సుపరిపాలనలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆర్థిక వ్యవస్థలో నాల్గవ స్థానంలో నిలిపాడని రెండవ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ,దేశ రక్షణ విషయంలో ఇతర దేశాల జోక్యం లేకుండా సొంతంగా దేశాన్ని కాపాడుతున్నాడు,370 ఆర్టికల్ రద్దు , త్రిబుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ,ముఖ్యంగా చట్ట సభలలో మహిళలకు 33 శాతం కల్పించారు నిరు పేదలకు ఉచిత సన్న బియ్యం ఇస్తున్న మోదీ గారి గురించి బీజేపీ గురించి ఇంటిఇంటికి ప్రచారం చేయాలి అని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి. అసెంబ్లీ కన్వీనర్ అమనగంటి కృష్ణ. ఎలకుర్తి జైపాల్. ఎలకుర్తి రమేష్. స్థానిక మాజీ ఎంపీటీసీ ఏ.టీ. రాధిక. కందుకూరు మాజీ సర్పంచ్ వానం మౌనిక జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్. జెల్ల బాస్కర్.వడ్త్యా బిక్షపతి నాయక్. కుంభం రామకృష్ణ. మాధారమోని ఆంజనేయులు.పులిజాల రమేష్. బర్పటి కొండల్ మేళ్ల సాయి. గాయల రాఘవేంద్ర. అమృత్. సాయి గౌడ్. బొర్ర రాములు. కుంభం వెంకటయ్య సాయి యాదవ్. అజయ్ కొండల్. రేణు యాదవ్. రెనయ్య. బాస్కర్. మరియు మండల నాయకులు,శక్తి కేంద్ర ఇంచార్జులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చిలకల శ్రీనివాస్ యాదవ్

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన నల్ల గణేష్ యాదవ్**



చౌటుప్పల్,జూన్20 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో అఖిలభారత యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చిలకల శ్రీనివాస్ యాదవ్ ను మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన నల్ల గణేష్ యాదవ్ ను చౌటుప్పల్ అఖిలభారత యాదవ సంఘం చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ నేతృత్వంలో శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవ సలహాదారులు నల్ల పార్వతాలు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్,మల్లికార్జున దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్,ఉపాధ్యక్షుడు గుణమోని లింగస్వామి యాదవ్,నాయకులు ఎర్రగొని మల్లేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్,మెండే మల్లేష్ యాదవ్,ఎర్రసాని శేఖర్ యాదవ్,మార్గం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొని సన్మానించారు.

## బిజెపి డిండి పట్టణ అధ్యక్ష ఏకగ్రీవ ఎన్నిక

**- పట్టణ అధ్యక్షునిగా బాధమోని సాయి గౌడ్**



డిండి జూన్ 20 నిజంచెపుతాం : భారతీయ జనతా పార్టీ డిండి పట్టణ అధ్యక్షునిగా బాదమోని సాయి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిండి మండల బిజెపి అధ్యక్షుడు సింకారు సైదా జి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిండి గ్రామంలో గల మౌలిక సదుపాయాల విషయమై కరెంటు సమస్యపై బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలకుతెలియపరచాలని పార్టీకార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాదేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.ఈకార్యక్రమంలో ఏటి రాధిక, వావిళ్ళ అంజి యాదవ్, రేణు యాదవ్,గాయాల రాఘవేందర్,అమృత్, మరియు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ మెంబర్ గా బరిలో ఉన్న న్యాయవాది నర్రి స్వామిని సన్మానించిన చౌటుప్పల్ కోర్ట్ అధ్యక్షులు బాల్య వెంకటాచలం

**- బార్ ఆసోసియేషన్ సభ్యులు**



చౌటుప్పల్,జూన్20 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బరిలో ఉన్న న్యాయవాది,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,అఖిల భారతీయ న్యాయవాద సంయుక్త సంఘటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కుర్మని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలం మరియు బార్ ఆసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి మెమొంటోతో సన్మానించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం మాట్లాడుతూ.. నర్రి స్వామి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే,సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్న సామాజిక,రాజకీయ చైతన్యం కలిగిన న్యాయవాది అని కొనియాడారు.చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లో ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా మరియు లైబ్రరీ సెక్రటరీగా గెలుపొంది తన వంతు సేవలను అందించాడు.కాబట్టి మా అసోసియేషన్ న్యాయవాదుల జనరల్ బాడీ మీటింగ్ అనంతరం నర్రి స్వామిని గౌరవంగా సన్మానించామని తెలిపారు.నర్రి స్వామి బార్ కౌన్సిల్ మెంబర్ గా బరిలో ఉంటే చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నుంచి మద్దతు తెలియజేస్తూన్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి, ట్రెజరర్ రమేష్ జాయింట్ సెక్రెటరీ స్వాతి,శేఖర్,శ్రీశైలం యాదవ్,కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా,శివ కుమార్, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి,మాజీ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్,మాజీ జనరల్ సెక్రెటరీ పాల పరమేష్ సీనియర్ న్యాయవాదులు రాధాకిషన్ రావు,తడక మోహన్ సత్తిరెడ్డి,వెంకటయ్య, శ్రీకాంత్,శ్రీశైలం అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,జూన్20(నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రంలోని కొత్త కాలనికి చెందిన నల్ల జయమ్మ మరణించగా శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ వారి కుటుంబ సభ్యులు పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మరియు మండల కేంద్రం చెందిన మహమ్మద్ మెహబూబీ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్,భిక్షపతి,నర్సింహులు,ప్రవీణ్,సత్తయ్య,రాజు,నాని,కొత్త కనకయ్య,గొళ్ళైన స్వామి,అవినాష్,చింటూ,విజయ్,సాయి మనోజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

**- ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగలి**



చౌటుప్పల్,జూన్20నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రాంత పరిధిలో గత 30 సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీ లేక ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల అగ్రవర్ణ పేద ప్రజలు విద్యకు దూరమవుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో ఈ రాష్ట్రాన్ని పాలించిన పాలకులు ఈ ప్రాంత అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో డిగ్రీ కాలేజీ కట్టించలేదు.మరి ఇప్పటికైనా మునుగోడు నియోజకవర్గానికి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని ప్రగల్బాలు పలికే ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా కావస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజగురించి పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్):రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకట్ కట్ చేసి శుబాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి,డైరీక్టర్ మచ్చ శ్రీను మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, నాయకులు కొణతం చిన్న సీతా రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు శ్రీనివాస్, సంకమలద్ధి లీలా మనిషా రెడ్డి, ఇంజమూరి శ్రీకాంత్, సైదులు, వీరబాబు, గంట సైదులు, రవి, సైదులు, శ్రీను, రాము, వెంకటరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 12,13 వార్డుల్లో తడి -పొడి చెత్త పై అవగాహన ర్యాలీ.



నేరేడుచర్ల, జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీల్లో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 19వ రోజు శుక్రవారం పట్టణంలోని 12, 13 వార్డుల్లో అవగాహాన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువుల తాయరీ, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రాత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా వార్డులో మురుగు కాల్వను శుభ్రం చేయడంతో పాటు రహదారికి ఇరువైపుల ఉన్న పచ్చి మొక్కలను తొలగించారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# కరాటే తో.... ఆరోగ్యం ...భద్రత





**- కరాటే మాస్టర్ బొంకూరి అరుణ బ్లాక్ బెల్ట్**
**- దైనందిక జీవితంలో కరాటే.. ప్రతి ఒక్కరికి అవసరం.**
**- 5సంవత్సరాల 40 సంవత్సరాల వయస్సు వరకు శిక్షణ ఇవ్వబడును**

తుంగతుర్తి జూన్ 20 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తుంగతుర్తి పట్టణ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు క్రీడాకారులకు క్రీడాభిమానులకు 10 సంవత్సరముల అనుభవంగాల కరాటే మాస్టర్ బొంకూరి అరుణ సారధ్యంలో మన తుంగతుర్తి పట్టణ కేంద్రంలోసుమన్ శోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరాటే కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రతిరోజు శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ప్రస్తుతం శిక్షణ పొంది జిల్లా స్థాయిని జాతీయ స్థాయి వరకు విద్యార్థులు కరాటేలో ఎన్నో గోల్డ్ మెడల్ సాధించి సంచలనం సృష్టించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో కరాటే జూడో, జిమ్నాస్టిక్, ఫిజికల్ ఫిట్నెస్, వెయిట్ లాస్ ,కిక్ బాక్సింగ్ సరికొత్త విద్యలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దైనందిక జీవితంలో ఆత్మస్థైర్యం మనల్ని మనం కాపాడుకోవడం కోసం విద్యార్థులు ,యువత ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలి ప్రతి ఒక్కరికి నేర్పించాలి, మిమ్మల్ని మీరు కాపాడుకోవడం, ప్రత్యేకంగా మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని తుంగతుర్తి మండల విద్యార్థిని విద్యార్థులు యువత ప్రతిరోజు కొంత సమయం కేటాయించి శిక్షణ పొందినట్లయితే ఆరోగ్యంతో పాటు.. భద్రతా కూడా పొందవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,పూర్తి వివరాల కోసం8790578700 సంప్రదించాలని ఆమె కోరారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

**- ఎంఈవో సత్యనారాయణ రెడ్డి.**



నేరేడుచర్ల, జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్):ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఈవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులకు కృతజ్ఞతగా విద్యార్థులు మొక్కలు బహుమతిగా ఇవ్వడం ఒక మంచి కార్యక్రమం అన్నారు. మీరు నాటే మొక్కలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతాయన్నారు. తల్లికి పండ్లు ఇచ్చే మొక్కలు, తండ్రికి నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ -భారతి రెవెన్యూ సదస్సులు పొడగించాలి



నేరేడుచర్ల, జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్): భూ సమస్యలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులు మరో మూడు రోజులు పొడగించి దరఖాస్తులు స్వీకరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కారాయలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరిగిన భూ భారతి సదస్సులు నిర్వహించినప్పటికి కొంత మంది ఆరోగ్య, ఇతర కారణాల వల్ల దరఖాస్తులు చేసుకోలేక పోయారని, మరో మూడు రోజులు దరఖాస్తులను స్వీకరించి రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సురిగి సైదులుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు మంద సైదమ్మ, బొలెద్దు శైలజ, మహమ్మద్ ఖాసీం, శంకర్, నాగయ్య, రమేష్, సైదమ్మ, లలిత, బుజ్జమ్మ, జానకిరాములు, సైదా తదితరులు పాల్గొన్నారు.

# రుద్రమ చెరును రిజర్వాయర్ గా మార్చడం నా సంకల్పం



తుంగతుర్తి జూన్ 20 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ్మ చెరువు రిజర్వాయర్ 1.5 టీఎంసీ, డిబిఎం - 70 నుండి 1.5 కిలోమీటర్ ఎస్సారెస్పీ కాలువ పొడిగింపు కొరకై క్షేత్ర స్థాయిలో సంబంధిత నీటిపారుదల శాఖ డీ ఈ, నవీన్ కుమార్, అధికారులతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..రుద్రమ్మ చెరువులో 800 మీటర్లు తవ్వితే ఆఫ్ టిఎంసి నీటి నిల్వ ఉండి లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది.రుద్రమ చెరువు రిజర్వాయర్ పూర్తయితే తాగు సాగినీటితోపాటు రాష్ట్రంలో నెంబర్ వన్ పర్యాటక ప్రాంతం అవుతుందిరుద్రమ చెరువు గుట్టలలో రాణి రుద్రమదేవి తిరిగిన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయికాకతీయుల రెడ్డి రాజులు నిర్మించిన రుద్రమ చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు.ఎస్సారెస్పీ సెకండ్ ఫేజ్ లో బయన్న వాగునుండి మూడు డిఎం బీలుగా విభజించడం జరిగింది70 డిబీఎం నుండి దాదాపు తొమ్మిది కిలోమీటర్ల దూరం నుండి రుద్రమ్మ చెరువులోకి నీరు రానుంది.రుద్రమ చెరువు పనులు పూర్తయితే దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది రుద్రమ చెరువు ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంత కేంద్రంగా చేయాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ ను కోరానని అన్నారురుద్రమ్మ చెరువును రిజర్వాయర్ చేయడం నా సంకల్పం దానికోసం నిర్విరామంగా కృషి చేస్తాను అని అన్నారుఎస్టిమేషన్ రిపోర్టు తయారుచేసి అందజేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి డి ఈ హరిబాబుకు ఫోన్లో తెలిపారు ల్యాండ్ ఆక్యుపేషన్ కోసం రైతులతో నేను మాట్లాడి ఒప్పిస్తాను .13 కోట్ల వ్యయంతో నైజం కాలం నాటి కేతిరెడ్డి కాలువ పనులు జరగనున్నాయి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడాను అని తెలుపుతూబునాది గాని కాలువ కోసం 267 కోట్లతో నిర్మించనున్నారుక్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో ఎమ్మెల్యే స,అధికారులు ఫోన్లో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే మందుల సామేలుతో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు. భారీ బహిరంగ సభను ఎక్కడ ఏర్పాటు చేయాలో చూడాలని ఎమ్మెల్యేకు ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు.దానికి స్పందించిన ఎమ్మెల్యే సామేలు త్వరలో దాదాపు 40 నుండి 50 వేల మంది భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రారంభించడం ఆనందదాయకమని గొప్ప వరమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ అధికారులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి నాయకుడు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే దేశం అభివృద్ధి...



నేరేడుచర్ల, జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్): ప్రధాన మంత్రి మోడీ పాలనలోనే దేశం అబివృద్ధి చెందుతుందని బిజేపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, నియోజకవర్గ సంకల్ప సభ ఇంచార్జీ సాధినేని శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంకల్ప సభలో ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అదుతున్నాయని అన్నారు. బిజేపీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. గత 11 సంవత్సరాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలపై స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వల యోజన, జనదన్, ముద్రా, స్టార్టఫ్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ప్రభావం గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయమంగా మెరుగుపరిచిందన్నారు. ఈ సమావేశానికి బిజేపీ మండల, పట్టణ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్, కొణతం నాగిరెడ్డి, సంకల్ప సభ ఇంచార్జు విజయ భాస్కర్ రెడ్డి, నర్సింగ్ అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, కాంపెల్లి నారాయణ రెడ్డి, కాలం నాగమణి, బాల వెంకటేశ్వరుల, శోభరెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, మధు, కిషోర్, అంబటి నాగేశ్వరరావు, రాంరెడ్డి, జగతయ్య, హిందుజ, సత్యం లు ఉన్నారు.

# సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల కౌలువేలంపాటలు



కోదాడ, జూన్ 20(నిజం చెపుతాం) కోదాడ,తమ్మర గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ భూముల కౌలు వేలం పాటలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి తుమ్మల వెంకట చలపతి దేవాలయ కమిటీ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారుసందర్భంగా జరిగిన పాటలలో తోట దగ్గర 3 ఎకరాలు తూమాటి రామయ్య 1,32,000 కు పాడడం జరిగింది. అలాగే 6 ఏకరాలు సామినేని వెంకటేశ్వర్లు 2,69,000 వేలకు, సామినేని వెంకటేశ్వర్లు 2 ఎకరాలు తోట బీడు1,07,000 కు, ఒక ఎకర ము రావి కుంట చేను షేక్ రియాజ్ 33,000 వేల రూపాయలకు, రెండున్నర ఎకరాల మాగాణి షేక్ హుస్సేన్ 1,06,000 రూపాయలకు పాడుకోవడం జరిగినది.ఇట్టి భూమి రెండు పంటలు రైతులు కౌలుకు చేసుకోవచ్చు కార్యక్రమంలో మూడో వార్డు మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల రాధాకృష్ణ , రైతులు బొల్లు ప్రసాద్, కనకాల శ్రీధర్, బొల్లు నరేష్, కిరణ్ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, తూమాటి రామయ్య శ్రీనివాసరావు సామినేని సుబ్బారావు ,జానిమియా తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు





**- రోగులకు పండ్లు పంపిణీ-**

కోదాడ, జూన్ 20( నిజం చెపుతాం)అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్,నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరి,వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ, జూన్ 20( నిజం చెపుతాం)**

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శుక్రవారం కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఉత్తంకుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మండలానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారని కొనియాడారు గణపవరం గ్రామంలో మేళ్లచెరువు రోడ్డు నుంచి గ్రామాల్లోకి రావడానికి ఇరువైపులా తారు రోడ్డు నిర్మించి ప్రజలకు సుఖమైన ప్రయాణాన్ని అందించారని తెలిపారు అలాగే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున బాణాసంచి కాల్చారుఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గణపవరం గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు తొగర్రాయి వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు రామలక్ష్మి పురం గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల సాగర్ రెడ్డి ఎర్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల సుభాష్ రెడ్డి వేమూరి మధు లిక్కి గురవమ్మ వెంకటయ్య, బండి చిన్నకోటయ్య, బండి సత్యం ,కాసాని శ్రీనివాసరావు పిడమర్తి బిక్షాలు, పిడమర్తి వెంకట్రావు,మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి కాసాని శ్రీనివాసరావు, నల్లబండగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి, సుశీల బెంజిమెన్ ,శరభయ్య దొరకుంట మాజీ సర్పంచ్ గద్దె వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు





హుజూర్ నగర్ జూన్ 20 నిజం చెపుతాం న్యూస్ స్థానిక శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుక పురస్కరించుకొని ఈ రోజు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు అధ్యక్షతన హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్లో భారీ కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం, జైల్లో ఖైదీలకు పండ్లు అందజేత మరియు గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరా సెంటర్ నుండి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్ని వేడుకల్లో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఉదయం 10 గంటలకు ఇందిరా సెంటర్ నుండి ర్యాలీ ఏరియా హాస్పిటల్ కు ఉదయం 10.20 జైల్లో ఖైదీలకు జైలు వార్డర్ చేత పండ్లు అందజేతలో ఉదయం 10.30 నిమిషాలకు ఏరియా హాస్పిటల్లో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం ప్రారంభంలో ఉదయం 11 గంటలకు గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మరియు పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థితి పదవుల్లో ఉండాలని వారు హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల ప్రజలని కుటుంబ సభ్యులు గా భావిస్తారు కాబట్టి. వారి కుటుంబ సభ్యులుగా హుజూర్నగర్ పట్టణంలోని పార్టీ శ్రేణులు అందరం ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నామని తెలియజేసినారు

# ముగిసిన మానవ హక్కుల పరిరక్షణ శిక్షణ శిక్షణ తరగతులు

**- చివరి రోజు సమావేశంలో ప్రసంగించిన డా. కొప్పుల విజయ్ కుమార్**



అబిడ్స్ హైదరాబాద్ జూన్ 20 శుక్రవారం (నిజం చెపుతాం న్యూస్ )మానవ హక్కుల శిక్షణ తరగతులు అంటే మానవ హక్కుల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి మరియు వాటిని ఎలా రక్షించాలో నేర్పే కార్యక్రమాలు. ఇవి ప్రజలకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, ఇతరుల హక్కులను గౌరవించడానికి మరియు సమాజంలో మానవ హక్కులను ప్రోత్సహించడానికి సహాయపడతాయని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని అబిడ్స్ లో గురువారం మానవ హక్కుల శిక్షణ తరగతులు ముగిశాయి. చివరి రోజు ప్రసంగంలో డా. కొప్పుల విజయ్ కుమార్ మానవ హక్కులు అంటే ఏంటి, భారత రాజ్యాంగం వాటి విలువలు, ప్రాముఖ్యత మరియు చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణ ప్రభుత్వ విధానాలు గురించి మాట్లాడారు. మానవ హక్కుల శిక్షణ తరగతులు మానవ హక్కుల ఉద్యమంలో ఒక ముఖ్యమైన భాగం మరియు సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.మానవ హక్కుల గురించి నేర్చుకోవడంలో అంతర్జాతీయ ఏమిటంటే, అన్ని హక్కులతో పాటు వచ్చే బాధ్యతల గురించి తెలుసుకోవడం. మానవ హక్కులు వ్యక్తులకు మరియు మొత్తం సమాజానికి చెందినట్లే, మానవ హక్కులను గౌరవించడం, రక్షించడం మరియు ప్రోత్సహించడం అనే బాధ్యత వ్యక్తిగతమైనది మరియు సమిష్టిగా ఉంటుందన్నారు. మానవ హక్కులు అంటే జాతి, కుల, మత, భాష, లింగ, వర్ణ, వర్గ భేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు కలిగి ఉండడం అని గుర్తు చేశారు. మానవ హక్కులలో జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం, హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్య హక్కు లాంటి మరెన్నో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ డా. గంప హన్మ గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది కటారి రమేష్, రాష్ట్ర ఆర్బిట్రేషన్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రవీణ్, నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ మాచర్ల సాయి కిరణ్, నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, రూరల్ చైర్మన్ పిప్పరి హనుమంత్, సిరికొండ మండల చైర్మన్ కె. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పెట్ డివిజన్ రఘునాథ్ నగర్ లో మరియు ప్రేమ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



సీనియర్ నాయకులు స్థానిక బస్తి ప్రజలు పాక నర్సింగ్, శ్రవణ్ కుమార్,రమేష్, కృష్ణ, రాజ్ కుమార్,సంతోచారి,సాయి కళ్యాణ్,అరుణ్ కుమార్, రాజు,లక్ష్మమ్మ హార్టికల్చర్ సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

అంబర్పేట్: జూన్ 20( నిజం చెపుతా ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి రఘునాథ్ నగర్ లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలు డ్రైనేజీ మరియు విద్యుత్ వైర్ల పైన ఉన్న చెట్ల కొమ్మల సమస్యలు పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియజేసి చెట్ల కొమ్మలను తొలగింప చేయడం జరిగింది, అలాగే వీలైనంత త్వరగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులు సూచించారు, బోనాల పండుగ సమీపిస్తుండడంతో రఘునాథ్ నగర్ లో ఉన్న అమ్మవారి ఆలయం చుట్టుపక్కల పారిశుద్ధ్య పనులు మరియు అలంకరణ పనులను పరిశీలించారు.అనంతరం ప్రేమ్ నగర్ లో వేస్తున్న నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించి వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ స్థానిక బస్తీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ

# ఆమనగల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనికి





మాడ్గుల జూన్ 20 (నిజం చెపుతాం):ఆమనగల్ ప్రోహిబిషన్ %౦% ఎక్సైజ్ స్టేషన్ ను రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ సరూర్నగర్ డివిజన్ ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి తో కలిసి స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ చెప్పారు. ఈ మేరకు స్టేషన్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్,కడ్తాల్,తలకొండపల్లి మండలాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి పలు రకాల కేసుల వివరాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్త చేశారని ఆయన చెప్పారు.సర్కిల్ పరిధిలోని పలు గ్రామాలలోని ఫామ్ హౌస్, ఫంక్షన్ హాల్ లోకి డ్యూటీ ఫ్రీ లిక్కర్ రాకుండా చూడాలని గంజాయి సేవించే వారిపై నిఘ ఉంచి కేసులు నమోదు చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మత్తు మందు,డ్రగ్స్,నాటు సారాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా వివిధ కేసులలో పట్టుబడిన నాటు సారాయి,మద్యం సీసాలను స్టేషన్ ను తనిఖీ చేసిన అధికారుల పర్యవేక్షణలో ధ్వంసం చేశామని ఆయన వివరించారు.అనంతరం కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ఉన్న నీర కేంద్రంలోని నీరా తయారు చేయడానికి ఉపయోగించే పలు రకాల ప్రొడక్టను తనిఖీ చేసి కల్తీ లేని నీరాను తయారు చేయాలని నీర తయారు చేస్తున్న వారికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సూచించినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా కడ్తాల్ మండలంలో చరికొండ గ్రామంలో గీత కార్మికులు,నీరా గీసే కార్మికులతో తాటి వనంలో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు.అనంతరం చరికొండ,నాగిళ్ళ,ముద్విన్,శెట్టిపల్లి గ్రామాల నుండి రంగారెడ్డి,హైదరాబాద్ ప్రాంతాలకు కల్లు సరఫరా చేసే సప్లై దారులతో సమావేశమై ఎలాంటి కల్తీ లేని కల్లును తాటి వనంలోనే సేకరించి రవాణా చేయాలని వారికి సూచించినట్లు ఆయన చెప్పారు.కల్లు సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నత అధికారులకు రిపోర్ట్ ఇవ్వాలని ఆమనగల్ ఎక్సైజ్ అధికారులకు సూచించారని ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు కృష్ణ ప్రసాద్, అరుణ్ కుమార్,స్వప్న, హెడ్ కానిస్టేబుల్ శంకర్, సిబ్బంది సురేష్ బాబు,దశరథ్,శ్రీజ,ఆమని,శ్రీను, ఉపేందర్,నరసింహ, నీరా పాయింట్ సైంటిస్ట్ సత్యం గీత కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన



శేరిలింగంపల్లి, జూన్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్ధే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఎమ్ఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హెచ్ ఎమ్ ఎల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రెటరీ సిద్ధయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కోసం...

**అమ్మ ఫార్మసీ గ్రూప్ తరుపున రూ. 51,000 విరాళం**



షాద్ నగర్ జూన్ 20 (నిజం చెపుతాం )షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి అమ్మ ఫార్మసీ గ్రూప్ ద్వారా మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ సమన్వయకర్త కోస్గి యశ్వంత్ గౌడ్ కు అమ్మ ఫార్మసీ వెలిజర్ల అమ్మ ఫార్మసీ కమ్మదనం, అమ్మ ఫార్మసీ సోలిపూర్, అమ్మ ఫార్మసీ కోడిచర్ల బ్రాంచ్ ల ద్వారా వారికి రూ .51000 (యాభై ఒక్క వేల రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెడికల్ అసోసియేషన్ ద్వారా సూచనలు పాటించి వారి యొక్క సలహాల ద్వారా భవిష్యత్తులో ఎంతో మంచి సేవలు అందించి అదేవిధంగా పేద ప్రజలకు అందుబాటులో అమ్మ ఫార్మసీ ద్వారా అత్యంత తక్కువ ధరలకు మందులు అందజేస్తామని అదేవిధంగా షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అసోసియేషన్ మెంబర్స్ నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఫార్మసీ ఫౌండర్ మెంబెర్స్ తుప్పరి కుమార్ (ఫార్మసిస్ట్) మరియు తుప్పరి నరేష్ (అసిస్టెంట్ ఫార్మసిస్ట్), కావలి మల్లేష్ (రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్) తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నిలువరించాలి!!

### - బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - సంధవేని పవన్ యాదవ్



జన్నారం , జూన్ 20 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని నిలువరించి తక్షణమే ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంధ వేణి పవన్ యాదవ్ కోరారు. విద్యా సంస్థల హక్కు చట్టం 2009 సంవత్సరంలో కేంద్రంలో అమలులో వచ్చిన ఉత్తర భారత దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అమలకు నోచుకోవడం లేదని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్ ఫీజులు కాకుండా బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడిని అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు.

# మనస్థాపం తో వ్యక్తి ఆత్మహత్య



తలమడుగు జూన్ 20( నిజం చెపుతాం ప్రతినిధి): మండలం లోని డోర్లి గ్రామం లో మార్కాపు ప్రవీణ్ (30) ఇంట్లోనీ ఇనుప రాడ్డు కు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రాధిక తెలిపారు. ఎస్సై రాధిక తెలిపిన వివరాల మేరకు డోర్లి గ్రామానికి చెందిన మార్కాపు ప్రవీణ్ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు తన భార్య పుట్టింటికి వెళ్లి పోయింది అనే మనస్థాపం తో తగిన మైకం లో ఇంట్లోనే ఊరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు మృతునికి భార్య ఐదు సంవత్సరాల కుమారుడు ఉన్నాడని మృతుని తల్లి మార్కాపు లింగమ్మ పిర్యాదు మేరకు కేస్ నమోదు చేశామని ఎస్సై రాధిక తెలిపారు

# వృద్ధాశ్రమం లో పండ్ల పంపిణి



తలమడుగు జూన్ 20(నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలం లోని సాయిలింగి వృద్ధశ్రమం లో తలమడుగు మండల బీజేపీ యువ మోర్చ అధ్యక్షులు దాతజీ కిరణ్ జన్మదిన సందర్బంగా వృద్ధులకు పండ్లు పంపిణి నిర్వహించడం జరిగిందని తెలిపారు జన్మదిన రోజున వృద్దులకు పండ్ల పంపిణి చెయ్యడం చాలా ఆనందం గా ఉందని కిరణ్ తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బోనగిరి స్వామి ఉపాధ్యక్షులు నక్క ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న కోరాన్ల పురుషోత్తం రవి కైలాష్ ఉత్తమ్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పార్టీ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చెయ్యండి



తలమడుగు జూన్ 20 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఈ ఆదివారం ( 22.5.2025 ) రోజున 11గంటలకూ తలమడుగు మండలం లోని ఉండం ఆయుష గార్డెన్ లో 11సంవత్సరాల బిజెపి పార్టీ వికాసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా బీజేపీ పార్టీ బోత్ నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ప్రకటన లో తెలిపారు కావున నియోజకవర్గం లోని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు శక్తి కేంద్ర అధ్యక్షులుబూత్ అధ్యక్షులు మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అలాగే ముఖ్య కార్యకర్తలు తప్పకుండా హాజరు అయ్యి సమావేశాన్ని విజవంతం చెయ్యాలని తెలిపారు

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ




పాలేరు, జూన్ 20 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లో డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారుఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, వెంకటేష్, నిర్మలా రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఇచ్చారు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 20( నిజం చెపుతాం) ఈరోజు నారాయణపేట పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ యొక్క చెక్కును రమాకాంత్ యొక్క కుమారుని అనారోగ్యం వల్ల బాధపడిన వారికి పదివేల 500 చెక్కును ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజి , జిల్లా ప్రధాన కార్యదర్శిల రఘురామయ్య,గౌడ్, పట్టణ కార్యదర్శి నక్క సత్యనారాయణ, మరియు గోపాల్ పాల్గొన్నారు. ఈ చెక్కును తీసుకురావడానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశఅభివృద్ధిలో నడుస్తుంది

### - ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్



బోనకల్, జూన్ 20. నిజం చెపుతాం:మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్ళినప్పుడే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ కుమార్ అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో నిర్వహించిన ఉయ్ లీడ్ ప్రోగ్రాం ను గోవిందాపురం ఎల్ గ్రామంలో స్థానిక రైతు వేదిక నందు గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందాపురం గ్రామాలకు చెందిన మహిళలకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉయ్ లీడ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా తమ సంస్థ ఎఫర్ట్ సంస్థ భాగస్వామ్యంతో మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వచ్చిన సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సి టైజేషన్ మరియు ప్రస్తుత రాజకీయాలలో మహిళల పోషించాల్సిన ప్రముఖ పాత్ర గురించి అవగాహన కలిగించారు. జెండర్ ఈక్వాలిటీ గురించి మొదటగా కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేస్తూ బాలబాలికలను సమానంగా చూసినప్పుడే పిల్లలు దాని యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్ల గురించి తెలుపుతూ దానితోపాటు మహిళల ప్రాతినిధ్యం ఉన్నచోట ఆ మహిళ సంబంధికుల పాత్ర లేకుండా ఆ మహిళలే స్వతంత్రంగా వ్యవహరించేలా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో లింగ వివక్షకు తావు లేకుండా మగవారితో పాటుగా ఆడవారిని కూడా ప్రోత్సహించినట్లయితే మగవారితో పాటుగా అన్ని రంగాలలో మహిళలు రాణించే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా మహిళాభివృద్ధి జరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో పరిపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. సంస్థ బాధ్యులు ఎం కరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా గ్రామస్థాయిలో ఉన్న మహిళలకు తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు డా. లక్ష్మీకాంతమ్మ, అరుణ, రాణి, లాల్ బి ఉష మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముగిసిన 3 రోజుల ఎంపీఈడిఏ శిక్షణ కార్యక్రమం







### - సర్టిఫికెట్లు అందజేసిన తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్

పాలేరు, జూన్ 20 ( నిజం చెపుతాం న్యూస్) ముదిగొండ మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో సూర్య చంద్ర రైతుల సభలో సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ విజయవాడ వారిచే నిర్వహించబడిన 3 రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం నుండి శుక్రవారం తో ముగిసింది. ఈ 3 రోజుల శిక్షణ కార్యక్రమం లో వివిధ రకాల శాఖలు వారిచే ఆక్వాకల్చర్ లో మేలైన యాజమాన్య పద్ధతులు మరియూ విభిన్న జాతుల పెంపకం పై జనరల్ కేటగిరీ రైతులకు శిక్షణ ఇవ్వటం జరిగినది. దీనికి చివరి రోజున ముఖ్య అతిథిగా ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ హాజరై వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు మరియు ఉత్తమ ప్రతిభ ప్రదర్శన బహుమతి అందజేసారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని మహిళలు చేతివృత్తులు, వ్యాపారం, వ్యవసాయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం తహశీల్దార్ ని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈడీఏ నుండీ డాక్టర్ కె అయ్యప్పన్, జి శివ కృష్ణ, అత్తోట సాగర్ బాబు, పోకల మురళి, ఎఫ్‌పిఓ ఖానాపురం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో యోగా పై అవగాహన కార్యక్రమం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 20(నిజం చెపుతాం) శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ మరియు నారాయణపేట విద్యార్థులు యోగ ఆకారంలో కూర్చోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని ప్రాచీన భారతీయ సాంప్రదాయమైన యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరానికి యోగ డేకు ఒక థీమ్ ఉంటుంది యోగా వలన మానసిక శారీరిక శ్రేయస్సు తో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించడం దీని ఉద్దేశము అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ నిర్మల నర్సింలు పాల్గొన్నారు

# ఆసుపత్రులలో సేవలకు సంబంధించిన వివరాలను పొందుపరచాలి





మహబూబాబాద్, జూన్.20, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ ) శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో ప్రదర్శించాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఆయన హెచ్చరించారు. అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు ఈ తనికీలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సుమారు..300 కోట్లతో అనేక అభివృద్ధి పనులు..ఎమ్మెల్యే





రామగుండం జూన్ 20, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి,సంబంధిత మంత్రులకు రామగుండం నియోజవర్గ ప్రజల తరఫునుండి,ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.ప్రతి చిన్న గల్లీలో కూడా..అభివృద్ధి కనబడే విధంగా మీ అందరి ఆశీర్వాదంతో ముందుకు వెళుతున్నను ఎమ్మెల్యే అన్నారు.5 లక్షల ఎస్ డి ఎఫ్ ఫండ్ తో..10వ డివిజన్ రామ్ నగర్ లో 12 ఫీట్ల100మీటర్లతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగుల రమేష్ ఆధ్వర్యంలో.. ప్రారంభం చేసిన, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్.నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం.10వ డివిజన్ రామ్ నగర్ లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడమేనా ధ్యేయమని,ప్రజల సంక్షేమమే నా ప్రాధాన్యత అని,ఎమ్మెల్యే స్పష్టం చేశారునిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని,ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్‌లోని,రామ్ నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు, స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు పథకాల ద్వారా,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.నిరుపేద కుటుంబ ఎంటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా..పేద కుటుంబాలకు నివాస సౌకర్యం కల్పించ బడుతుంది అని తెలిపారు.అలాగే రేషన్ కార్డుల పంపిణీ ప్రతిచోట జరుగుతా ఉంది.అర్హులైన వారికి కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందుబాటులోకి వస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు .

## జవహర్లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధిపై కీలక సమీక్ష




రామగుండం జూన్ 20,(నిజం న్యూస్)శుక్రవారం రోజు ఉదయం 20 జూన్ 2025 న,రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తమ సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి, గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో..వాకర్స్ తో కలిసి,పాదయాత్ర (వాక్) చేయడమైంది.ఈ సందర్భంగా వారు వాకింగ్ చేస్తున్న వాకర్స్ ను స్వయంగా కలసి,వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉదయపు చల్లని వాతావరణంలో ప్రజలతో మమేకమై, వారి అవసరాలను దగ్గరగా తెలుసుకునే గొప్ప అవకాశంగా ఈ పాదయాత్ర నిలిచింది.జవహర్లాల్ నెహ్రూ స్టేడియం తెలంగాణ రాష్ట్రంలోనే,పేరు వచ్చే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తా..ఈ సందర్భంలో శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ స్టేడియం యొక్క ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. క్రీడాభివృద్ధికి, యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలి ప్రోత్సాహానికి ఈ స్టేడియం ఎంతగానో, ఉపయోగపడతుందని ఆయన పేర్కొన్నారు. వాకర్స్ తో మాట్లాడేటపుడు,వారు ఎత్తిచూపిన సమస్యలు,అభివృద్ధి అవసరాలను మనస్ఫూర్తిగా, పరిశీలించిన శాసనసభ్యులు,సమగ్ర అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి త్వరలోనే కార్యాచరణ ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. అత్యవసరంగా చేపట్టవలసిన అభివృద్ధి అంశాల్లో భాగంగా.వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు స్టేడియం లోని రాత్రి వెలుగుల ఏర్పాటు..పబ్లిక్ టాయిలెట్స్, చేంజింగ్ రూమ్స్ యొక్క ఏర్పాటు,మహిళల,వృద్ధుల కోసం ప్రత్యేక వాకింగ్ జోన్లుగ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థలో మెరుగుదల,యువత కోసం ఆధునిక క్రీడా పరికరాల ఏర్పాటు,ఈ సందర్భంగా..ఆయన సతీమణి ఠాకూర్ మాట్లాడుతూ...మహిళల ఆరోగ్యానికి,భద్రతకు సంబంధించి స్టేడియంలో.. తీసుకోవాల్సిన చర్యలపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు.ఆమె మాట్లాడుతూ...ప్రతీ మహిళ ఆత్మవిశ్వాసంగా ప్రతి ఉదయం ఇంటి బయటికి వచ్చి ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాలి.ఇందుకు మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడంలో ప్రభుత్వ బాధ్యత అత్యంత కీలకం అని అన్నారు.ఈ కార్యాచరణలో..స్థానిక కార్పొరేటర్లు,క్రీడా సంఘాల ప్రతినిధులు,వాకింగ్ క్లబ్ సభ్యులు, మరియు ఇతర అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.స్టేడియం యొక్క అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో పాటు స్థానికుల భాగస్వామ్యం కూడా అవసరం అనే విషయంలో అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారుశాసనసభ్యులు రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఉత్తమమైన క్రీడా మౌలిక సదుపాయాలు అందించేందుకు,నన్ను నేను అంకితముగా భావిస్తున్నాను.జవహర్లాల్ నెహ్రూ స్టేడియాన్ని రాష్ట్రంలోని మోడల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం అని,పేర్కొన్నారు.ఈ పర్యటన సందర్భంగా..స్థానిక వాకర్స్, క్రీడా ప్రియులు శాసనసభ్యులుకి కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవికంగా ప్రజలతో కలిసి ఉండి,వారి సమస్యలు తెలుసుకుని చర్యలు తీసుకునే ప్రజాప్రతినిధి రాజ్ ఠాకూర్ చూపిన కృతనిశ్చయానికి ప్రతి ఒక్కరూ..ప్రశంసలు కురిపించారు.ముగింపుజవహర్లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి మాత్రమే కాకుండా, రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పట్ల,శాసనసభ్యులు చూపుతున్న చొరవ, ప్రజలతో సన్నిహిత సంబంధం,అభివృద్ధి పట్ల కట్టుబాటు అన్ని వర్గాల్లో..విశేష ఆదరణను పొందుతున్నాయి.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు,వాకర్స్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నాప్, దొంగతనాన్ని ఛేదించిన నిర్మల్ పోలీసులు..

**- కిడ్నాప్, దొంగతనానికి పాల్పడిన ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 20 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో పొనకల్ గ్రామంలో చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసును నిర్మల్ పోలీసులు వేగంగా ఛేదించారు. బాధితుడు చిక్యాల హరీష్ కుమార్ రావు, %జుఇ ఐజజదీ% ఛైర్మన్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, హత్యాయత్నం కు ప్రయత్నించి, బెదిరించి నగదు డిమాండ్ చేయడమే కాకుండా ఇంటిలోకి చొరబడి బంగారం, నగదును మరియు వాహనమును దొంగలించిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగింది.

కేసు నేపథ్యం: ప్రధాన నిందితుడు షేక్ హైదర్ (వయసు 39, వృత్తి డ్రైవర్, నివాసం: పొనకల్ గ్రామం) గతంలో ఇతను బాధితుడైన చిక్యాల హరీష్ రావు వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడు, ఇతని ప్రవర్తన నచ్చక 6 నెలలకే పనిలోనుండి తీసివేయడం జరిగింది.దీనితో షేక్ హైదర్ పగ పెంచుకున్నాడు. అతను తన మిత్రుడు బానాల ప్రిన్స్ తో కలిసి ఈ కుట్రను పన్నాడు. వారి ప్రణాళిక మేరకు బానాల ప్రిన్స్ నివాసం గుంటూరు జిల్లా, తట్టురి రవి నివాసం విజయవాడ, కళకంటి సురేష్ నివాసం విజయవాడ, గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ, మధుసూదన్ నివాసం పొనకల్ నిందితులుగా ఉన్నారు. కిడ్నాప్‌కు అవసరమైన కత్తులు, తాళ్లు, మాస్కులు, ప్లాస్టర్లు ముందుగానే సిద్ధం చేసుకున్నారు.కిడ్నాప్ ఘటన వివరాలు:కిడ్నాప్ కు ముందు నిందితులకు మధుసూదన్(పొనకల్) అనే వ్యక్తి హరీష్ రావు రాకపోకల వివరాలు తెలియజేస్తూ సహకరించాడు. దీని కోసం రెండు సార్లు ఎక్కి నిర్వహించారు. కిడ్నాప్ కోసం నిందితులు పటాన్ చెరువులో లాంగ్ డ్రైవ్ కోసం అని ఒక షిఫ్ట్ కార్ అద్దెకు తీసుకున్నారు. దానిలో అందరూ పొనకల్ కి చేరుకున్నారు. తేది: 15.06.2025 అర్ధరాత్రి సుమారుగా 1:45 గంటలకు, నిందితులు పొనకల్ గ్రామంలోని బాధితుడి ఇంటి పైకప్పు ద్వారా లోపల ప్రవేశించి, అతని చేతులు కాళ్ళు కట్టి, నోరుమూసి బెదిరించారు. బంగారు చైన్, రెండు బంగారు బిళ్ళలు, డైమండ్ ఉంగరం మరియు రూ. 5,000/- నగదును దొంగలించారు. అనంతరం బాధితుడిని అతని కారు ఇన్నోవా లో కిడ్నాప్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు.

కిడ్నాప్ తరువాత మార్గంలో జరిగిన ఘటనలు:

బాధితుడిని రెండు కార్లలో ( టీఎస్ 01 ఈ ఎఫ్ 0666 బాధితుని కారు మరియు టీఎస్ 15 ఎస్ కె 6442) హైదరాబాద్ వైపునకు తరలించడంలో నిందితులు జాగ్రత్తగా ప్రణాళిక అమలు చేశారు.కారులో నిందితులు బాధితుడిని కత్తులతో బెదిరిస్తూ, అతని బంధువులకు ఫోన్లు చేయించి రూ. 3 కోట్లు డిమాండ్ చేశారు.బాధితుడు హైదరాబాద్ లో ఉన్న బంధువులకు ఫోన్ చేసి డబ్బులు ఇచ్చేలా ఒత్తిడి ఎదుర్కొన్నాడు.నిర్మల్ జిల్లా పరిధిలో నిందితుడు హైదర్ బిజెపి మైనారిటీ మోర్చా కన్వీనర్ గా పనిచేయడం వల్ల అతనిని గుర్తిస్తారు అని ముందుగానే గుర్తించి టోల్ ప్లాజాలు తప్పించే మార్గాల్లో ప్రయాణించారు.మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద కార్ ఫాస్ట్ ట్యాగ్ స్కాన్ కాకపోవడంతో కారును ఆపాల్సి వచ్చింది. అదే సమయంలో బాధితుడు కట్లు విడిపించుకొని నిందితులను తోసి కారులో నుంచి బయటికి దూకి పరారయ్యాడు.దొరికిపోతామన్న భయంతో నిందితులు బాధితుని కారును టోల్ ప్లాజా కు కొద్ది దూరం లో వదిలేసి, వారు కిరాయికి తెచ్చుకున్న మరొక కారులో దోచుకున్న సొత్తు తో పరారయ్యారు సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పందించి కేసును ఛేదించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు ,ఏఎస్పి నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయం తో చాక చక్యంగా నాలుగు రోజుల్లోనే నిందుతులని పట్టు కోవటం జరిగింది.నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:

కిడ్నాప్‌కు వాడిన కార్ ( టీఎస్15 ఎఫ్ కె 6442)బంగారు చైన్ బాధితుడి పర్సునగదు రూ. 2,000/-6 సెల్ ఫోన్ లు రెండు కత్తులురెండు ఇంచుల ప్లాస్టర్లు నిందితులు వదిలివేసిన బాధితుని కారు టీఎస్ 01 ఈ ఎఫ్ 0666జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఈ కిడ్నాప్ రాష్ట్రం లో చాలా సంచలనం సృష్టించింది. కిడ్నాప్ ను కేవలం మూడు రోజుల్లో ఛేదించి




నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. కేసు ఛేదనలో ఏ.ఎస్పీ నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు ప్రదీప్, శ్రీనివాస్, లింబాద్రి, శ్రీకాంత్, అశోక్, హెడ్ కానిస్టేబుల్ తాహేర్ ఖాన్,కానిస్టేబుల్స్ రాజేందర్, ముత్యం,సంతోష్,రాజు, సాయి కృష్ణ, ప్రవీణ్ దయాకర్,రమేష్, రాజ్ కుమార్, హోమ్ గార్డులు తక్కన్న,తిరుపతి,రమణ లను టీం లు చాకచక్యంగా పని చేశారు. వీరిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

నిందితుల వివరాలు:

1. షేక్ హైదర్ నివాసం పొంకల్,
2. బనాల ప్రిన్స్ నివాసం గుంటూరు
3. తట్టురి రవి నివాసం విజయవాడ
4. కళకంటి సురేష్ నివాసం విజయవాడ
5. గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ
6. మధుసూదన్ (పొనకల్) జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల ఉన్నారని తెలిపారు

# మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది

మహబూబాబాద్ జూన్,20,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)మహిళా సంఘాలలో సభ్యులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించిన: డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజులి శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో మండల సమైక్య సమావేశ మందిరంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం- 25 పురస్కరించుకొని జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, అధ్యక్షతన మండల సమైక్య మహిళా సభ్యురాలతో సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హార్టికల్చర్ అధికారి జి జినుగు మరియాన్న, హాజరయ్యారు జిల్లా సహకార అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం జ్యూట్ బ్యాగుల తయారీ, గోల్డ్ ప్రెస్ ఆయిల్ తయారీ, బేకరీల నిర్వహణ, తదితర ఉత్పత్తుల యొక్క మార్కెటింగ్ చేయు విధానంపై అవగాహన కల్పించడం జరిగింది ప్రస్తుత మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా అనుకూలమైనటువంటి ఉత్పత్తులను తయారుచేసి గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలన్నారు డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారిక కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా అనేక పథకాలను ప్రవేశపెడుతుందని అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి



పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ పంపులను మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నిర్వహణ, సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు అనంతరం కేసముద్రం మండలం




కల్వల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుంట కౌసల్య, భర్త గుట్టయ్య, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు సమావేశం అనంతరం జిల్లా హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, ఆయిల్ ఫామ్ హార్టికల్చర్ పంటలపై మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకూ అవగాహన కల్పించి పంటలు పండించి ఆర్థిక అభివృద్ధికి పొందాలని సూచించారు,ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిపిఎం నళిని, ఏపిఎం రాజీవ్ , మండల సమైక్య సిబ్బంది అమృత, సోఫియా, ఉమా, వెంకటనారాయణ, శ్రీనివాస్, వెంకటరమణ, పరుశురాం, స్థానిక పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి నేటి బయ్యారం పర్యటనలోనైనా ఏజెన్సీ ప్రజల ఆర్టిసి బస్ కల నెరవేరేనా....?

**-మండలంలో ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించండి.**

బయ్యారం:జూన్?.20.(నిజం చెపుతాం)బయ్యారం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం. ఈ మండల కేంద్రం నుండి మండల పరిధిలో చివరి గ్రామానికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళాలి.కానీ మండల కేంద్రం నుండి ఏజెన్సీలో గ్రామాలకు ఎన్నో ఏళ్లుగా బస్సు సర్వీసు లేదు.విద్యార్థులు కాలేజీ కీ మండల కేంద్రానికి వచ్చి చదువుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చదువు కోసం ఆటోల్లో ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువు సాగిస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడ్డప్పుడు వైద్యం కోసం వెళ్లాలన్న సరైన బస్ సర్వీస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసే లేదు.ఎంత అత్యవసరమైనా..సొంత వాహనంలోనో.? లేదా ఆటోలోనో.? ఏజెన్సీ గ్రామాలకు ప్రజలు వెళ్లాల్సిందే.గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏజెన్సీ గ్రామలలో పర్యటనలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేసిన సందర్భంగా మహిళలు,విద్యార్థులు, వృద్ధులు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ కావాలని ఎమ్మెల్యే కీ వినతి పత్రం ఇచ్చారు.కానీ సంవత్సరం గడిచిన బస్ సౌకర్యం గురించి ఊసే లేదు. ప్రజలు రవాణా కష్టాలు మారలేదు.విద్యార్థులు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లాలన్నా.. గ్రామస్తులు ఏదైనా పని కోసం జిల్లా కేంద్రం మహబూబాబాద్ వెళ్లాలన్నా బస్సు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో గ్రామాలకు ఇప్పటివరకు అసలు ఆర్టీసీ బస్సు ఊరికి వచ్చిందే లేదు.నేడు మండలంలో




మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగానైనా ఏజెన్సీ ప్రాంతానికి బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మాటలు ఘణం...చేతలు శూన్యం....

**- కేసముద్రం అభివృద్ధిపై కొయ్యరాని కోతలు.**
**- సర్కార్ ఏర్పడి ఏడాది దాటినా కదలని యంత్రాంగం.**
**- మున్సిపాలిటిగా మారినా ఎక్కడి గొంగలి అక్కడే.**
**- ఆస్పత్రి విస్తరణ,అంతర్గత రోడ్లు లేక ప్రజలకు ఇక్కట్లు.**
**- అడిగే వారు లేరు చేసేవారు జాడపత్తలేరు.**
**- ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి సొంత ప్రాంతంలోనే ఈ దుస్థితి.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం న్యూస్)పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్న చందంగా కేసముద్రం మండల పరిస్థితి మారింది.ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టుగా నేతల మాటల్లో కేసముద్రం అభివృద్ధి ఘణంగా ఉంది.కానీ వాస్తవంలో మాత్రం ఎప్పటి కథే కండ్లల్లో అవుపడుతోంది.సీఎం వెంట ముఖ్య సలహాదారుగా ఉన్నటువంటి వేం నరేందర్ రెడ్డి సొంత ప్రాంతంలోనే ఈ దుస్థితి ఉండటం అనేక విమర్శలకు ఆరోపణలకు తావిస్తోంది.మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు సాంక్షన్ అయిన కార్యరూపంలో మాత్రం కనబడడం లేదు.గత ప్రభుత్వం మొదలు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ వరకు అందరూ కేసముద్రంపై వరాలు కురిపించిన వారే తప్పా కార్యరూపం దాల్చడంలో నేతలు విఫలం అవుతూనే ఉన్నారుబిపేరుకేనా కేసముద్రం మున్సిపాలిటీ:గత పదేళ్లుగా మున్సిపాలిటీ చేస్తామని పబ్బం గడిపిన బీఆర్ఎస్ తన హయంలో చేయలేకపోయింది.ఆకరికి0 రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసముద్రాన్ని మున్సిపాలిటిగా మార్చింది.అయితే మండల కేంద్రానికి మంజూరైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. మున్సిపాలిటిగా మారిన కేసముద్రానికి శాశ్వత పురపాలక సంఘం కార్యాలయం లేదు.మున్సిపల్ సేవలపై స్థానిక ప్రజలకు అవగాహన లేదు.దీంతో ప్రజలు వారి సమస్యలపై అటు మున్సిపాలిటీని సంప్రదించాలా.. గ్రామ పంచాయతీ సిబ్బందిని సంప్రదించాలా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆగమాగం గందరగోళంగా మున్సిపల్ ఆఫీస్, నిర్వహణ కార్యకలాపాలు మారాయి. బిదిక్కులేని ఆస్పత్రి విస్తరణ:50 పడకల ఆస్పత్రి కేసముద్రానికి మంజూరుకాగా.. ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. కనీసం ఆస్పత్రి విస్తరణకు స్థలం సేకరణ కానీ, శంకుస్థాపన పూజలు కానీ జరగలేదు. హాస్పటల్ నిర్మాణానికి టెండర్లను ఖరారు అయిన నిర్మాణ పనుల జాడేలేదు.దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవరం అయితే.. తప్పకుండా మానుకోట లేదా వరంగల్, ఖమ్మం, తప్పితే హైదరాబాద్‌కి తరలాల్సిన పరిస్థితి ఏర్పడింది.చిన్నపాటి యాక్సిడెంట్ అయినా కూడా లోకల్ ఆర్ఎంపీల వద్దకే వెళ్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి దగ్గరపట్లో లేక మండల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొటున్నారు. ఆస్పత్రి విస్తరణకు ఎప్పుడు చర్యలు తీసుకుంటారనేది క్లారిటీ లేదు. కనీసం మండల స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై దృష్టిపెట్టని పరిస్థితి నెలకొంది. బిఅధ్వానంగా రోడ్లు.కేసముద్రం మండలాన్ని అంతర్గత రోడ్ల సమస్య వెంటాడుతూనే ఉంది. మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ కారణంగా.. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరంగా ప్రయాణం చేయాల్సి వస్తే వారికి నరకమే అవుపడుతోంది. స్థానికంగా రహదారుల నిర్మాణాలు పూర్తి కాలేదు. వర్షాకాలం వచ్చిదంటే మండల కేంద్రంలోని స్థానిక ప్రజలకు పట్టపగలే చుక్కలు అవుపడతాయి. వచ్చే వర్షాకాలం నాటికి కూడా చెదిరిపోయిన అంతర్గత రహదారులను పూర్తి చేయకపోతే ఏళ్లనాటి కష్టం అట్లనే కొనసాగుతూనేపి ఉంటుంది. అంతర్గత రోడ్లపై అధికారులు కూడా దృష్టి పెట్టడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణం చేస్తున్నా రహదారుల సమస్యలపై కనీసం గలం విప్పింది లేదు. ఈ కారణంగా ప్రజల సమస్యలు అడిగేవారు దిక్కులేకుండా పోయారనే విమర్శలు వల్లువెత్తుతున్నాయి.వివిధ గ్రామాలకు మంజూరు అయిన రోడ్లు అంతే సంగతి.పోసిన ఆ కాస్త రోడ్లలో నాణ్యత లోపమే..బిజాడపత్తలేని ఫైర్ స్టేషన్...మండలంకు మంజూరైన అగ్నిమాపక కేంద్రం ఇవాల్టికి కార్యరూపం దాల్చలేదు.మండలానికి ఒక్కటి కూడా అగ్నిమాపక వాహనాలు రాలేదు. దీని కారణంగా అనుకోకుండా అకస్మాత్తుగా ఏర్పడిన ప్రమాదాల నివారణకు చర్యలు కరువయ్యాయి. ఇలా మండల పరిధిలో ధాన్యం లోడుతో వెళ్లే ట్రాక్టర్లు కరెంటు వైర్లు తగిలి మంటల్లో అగ్గిబూడిదయ్యాయి ఇలాంటి ఘటనలు గత ఏడాది వివిధ గ్రామాలలో చోటుచేసుకుంది. అంతేకాదు గత రెండేళ్ల క్రితం ఓ గోదాంలో పత్తి,ఓ మిల్లులో ధాన్యం మొత్తం అగ్గిలో బుగ్గి అయ్యింది. ఇలా ఎవరిదైనా పేదవారి ఇళ్లు అనుకోకుండా విద్యుత్తానికి గురైనా కాపాడే నాదుడు లేకుండా పోయాడు. మానుకోట నుంచి ఫైర్ సిబ్బంది వచ్చే వరకు ఘటనాస్థలంలో జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫైర్ స్టేషన్‌ని కేసముద్రంకు మంజూరు చేసినప్పటికి అడుగులు ముందుకు పడటం లేదు.బిడిగ్రీ కాలేజీ,పాలిటెక్నిక్ కాలేజీ:మండలానికి ఇటీవల రేవంత్ సర్కార్ డిగ్రీ కాలేజీ మంజూరు చేసింది.తొలి బ్యాచ్ కూడా ప్రస్తుతం పరీక్షలకు సన్నద్ధం అవుతోంది. అటు పాలిటెక్నిక్ కాలేజీ కూడా మంజూరు అయింది. అయితే వీటిలో వసతులు కరువయ్యాయి. విద్యార్థులకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు తాత్కాలికంగా తీసుకున్న బిల్డింగులలో లేవు. ఒక ఏడాదిలో కొత్త భవనం పూర్తి చేస్తారని మండల ప్రజలు ఆశించినప్పటికీ ఆశలు అవిడాశలే అయ్యాయి.పాలిటెక్నిక్ కళాశాల పేరుకు మంజూరు అయ్యింది కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు.పేద బిడ్డలు చదువుకునే విద్యా కేంద్రాల్లో వసతులేమి కొట్టుమిట్టాడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో శాశ్వతంగా డిగ్రి కాలేజీ ఏర్పాటుకు భూమిని సేకరించే పనులు కూడా ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలకు వసతులు కల్పించి, శాశ్వత బిల్డింగ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. – బిసెంట్రల్ లైటింగ్ ఎక్కడా..?కేసముద్రం పట్టణ కేంద్రంలో సుమారు రూ.30కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నెలలు గడుస్తున్నా సెంట్రల్ లైటింగ్ పనులు మొదలు పెట్టలేదు. కాంట్రాక్టరే ఖరారు కాలేదని సమాచారం. సెంట్రల్ లైటింగ్ లేక ప్రజలు తిప్పలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేయాలన్న.. పరిస్థితులు ఇబ్బంది కరంగా మారాయి. మంజూరైన సెంట్రల్ లైటింగ్ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. బిమంజూరైన విద్యుత్ సబ్టేషన్ల పరిస్థితి ఏంటి. కేసముద్రానికి రెండు విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరయ్యాయి. ప్రతిపాదనలు వచ్చిన నిర్మాణ పనులు మాత్రం ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పనులు ముందుకు సాగడం లేదు.విలేజ్ కేసముద్రం ఉప్పరపల్లి గ్రామానికి రెండు విద్యుత్ సబ్టేషన్లు మంజూరు అయి నెలలు గడుస్తుంది. కానీ నేటి వరకు నిర్మాణ పనులు జరగడం లేదు.బిపనులు ముందుకు సాగేనా..?ముఖ్యమంత్రి సలహదారుగా వేం నరేందర్ రెడ్డి తన సొంత ప్రాంతంపై మక్కువతో వివిధ అభివృద్ధి పనులను మంజూరు చేస్తున్నప్పటికీ.. ఎక్కడో అధికారుల లోపం, స్థానిక లీడర్ల సమన్వయం లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదనే టాక్ లోకల్‌గా వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలే విమర్శలు ఎక్కుపెడుతున్నారంటే ఆలోచించాల్సిన విషయం. మాటలకే పరిమితం కాకుండా, మాటలను చేతల్లో చూపించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కేసముద్రంకి మంజూరైన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజాలు కోరుతున్నారు.

## నేరేడు పండ్ల గింజలు సేకరణ... జడ్ పి యచ్ యస్ ఓటాయి విద్యార్థులు.



కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 20(నిజం న్యూస్) పద్మశ్రీ వన జీవి రామయ్య గారిని స్ఫూర్తి గా తీసుకోని, పర్యావరణ విద్యలో భాగంగా ఈరోజు ఓటాయి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులచే "విత్తన సేకరణ "అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించనైనది. ఇందులో భాగంగా ఓటాయి గ్రామం లోని నేరేడు (జిన్న )చెట్ల వనానికి విద్యార్థులను తీసుకొని వెళ్లి నేరేడు పండ్ల గింజలను సేకరించనైనది. వీటిని కొన్ని రోజులు ఆ రుబయట ఆరబెట్టి బంక మట్టి సేకరించి ఆ గింజలతో కలిపి సీడ్ బాల్స్ తయారు చేసి సమీపంలోని బీ డు వారినా, బంజరు, బోడు ప్రాంతాలలో చల్లినట్లయితే కొత్త నేరేడు మొక్కలు మొలుస్తాయని తద్వారా చెట్లు పెరిగి అడవులు తయారు అవుతాయని విద్యార్థులకు వివరించనైనది. ఈ సృష్టిలో గాలి, నీరు అలాగే ప్రతి జీవి తమకు తెలియకుండానే విత్తన వ్యాప్తికి కారణమైనప్పుడు ఇంతటి సుఖ, సౌకర్యావంతమైన జీవనాన్ని గడిపే ఆధునిక మానవుడు విత్తనాలను, వివిధ రకాల పండ్ల గింజలను సేకరించి వ్యాప్తి చేసి కొత్త మొక్కలను పెంచి అడవుల పెంపకానికి దోహద పడాలని వన ప్రేమి ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మం లో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు అజ్మీర కోటేశ్వర్, భూక్యా.దశరథ్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్యా. రమేష్, ధనసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల తదితరులు పాల్గోన్నారు.



## జూన్ 26న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్.**



బయ్యారం:జూన్.20.నిజం చెపుతాం)సేవాలాల్ రాష్ట్ర మహాసభను జూన్ 26, గురువారం మధ్యాహ్నం 12-00గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు జరుపబడును.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ, రాష్ట్ర పాత కమిటీలు రద్దు చేస్తూ, నూతన కమిటీ మరియు అనుబంధ కమిటీలు ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా రాజ్యాంగం ఇచ్చిన ఫలాలు గిరిజనులకు దరిచేరలేదు. అందుకు నిదర్శనం నేటికి ఆర్థికంగా, సామాజిక, సాంఘీక సమానత్వం రాకపోవడం, వివక్షను అనుభవిస్తూ, అర్ధాకలితో, హత్యాచారాలతో, ఏజన్సీలో అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అర్ధాయుషుతో జీవనం కొనసాగిస్తున్నారు. న్నారు. నేటికి గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందక, బలమైన పౌష్టికాహారం అందక, సరియైన ఉపాధిలేక 50 శాతం గిరిజనులు ఉన్నారంటే అతిశయోక్తికాదు.సేవాలాల్ సేన సెప్టెంబర్-9, 2015న రి.నెం. 927/2015ను వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ నాయకత్వంలో స్థాపించిన విషయం మనందరికి తెలిసిందే.రామ్ రామ్ మహారాజ్ దివ్యహస్తముల మీదుగా ఆనాటి తెలంగాణ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షములో ప్రారంభించుకున్నాము. సేవాలాల్ సేన స్థాపన ముందు, స్థాపన తరువాత స్పష్టమైన తేడాను చైతన్యాన్ని, మన జాతికి ఘనమైన మార్పుకు కారణమైనది.ఈ సభ ఉద్దేశ్యం ముఖ్యంగా బంజారా బిడ్డల హక్కులకై,,,,సేవాలాల్ ప్రధానమైన డిమాండ్స్.కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి.నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలి. తిరుమల తిరుపతిలోని హాతిరాం బావాజీ మఠ్ మహంతిగా బంజారా సాధువుని నియమించాలి.హాతిరాం మఠ్ ఆస్తులను కాపాడాలి.గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ పెంచాలనే కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. ప్రస్తుత జి.ఓ.నెం. 33 ద్వారా అమలు అవుతున్న 10% కాపాడాలి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. జి.నెం.3 స్థానంలో వేరొక జి.ఓ. ద్వారా 100% ఉద్యోగాలు ఏజన్సీ గిరిజనులకు అమలు చేయాలి. ఎస్సి/ఎస్టీ ప్రమోషన్లలో అడక్వేసిని తొలగించాలి. ప్రత్యేక ఎస్టీ కమీషన్ నియమించాలి. ప్రైవేటు రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్ కల్పించాలి.ఎస్టీ పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలి. హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్నప్రతి గిరిజన బిడ్డకు 120 గజాల భూమిలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. (సింగరేణి బస్తీ, ఎన్.టి.ఆర్.నగర్ బస్తీ తదితర బస్తీలు) నిరుద్యోగులకోసం జాబ్ క్యాలండర్ విడుదల చేయాలి. మైదాన ప్రాంతంలో 5 ఐటిడిఏలు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తక్షణమే ఏర్పాటుచేయాలి.ఈ మహాసభలో మాళోత్ సైదా నాయక్,భూక్యా సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు.రమేష్ గిరిజి మహారాజ్,లకావత్ స్వరాజ్ నాయక్,నూనావత్ అశోక్ నాయక్,శ్రీనివాస్ నాయక్, కిషన్ నాయక్, దుర్గ,తదితర నాయకులు పాల్గొంటారు.

## ఆయిల్ ఫామ్ సాగు ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం





ఏటూరునాగారం(ములుగు)జూన్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తేది:20-6-2025. రోజున రాంనగర్, గోవిందరావుపేట మండలంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు మాట్లాడుతూ భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నుల కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నది. సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది.కావున 67% పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది. జె. శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90 శాతంరాయితీ అనగా ఎకరానికి రూ.11600/- మరియు 4 సంవత్సరాల వరకు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800/- డ్రిప్ పరికరాల కోసం రూ. 22,518 మొత్తంగా రూ.50918/- రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుంది. ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మల్చింగ్, పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్, స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుంది.ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు, డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100 శాతం రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ, ఏటునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది. కావున ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్, మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధి లేదా సమీప ఉద్యాన అధికారులు సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, కే ఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్, నవీన్ నాయక్, ,రైతులు సోనియా నాయక్, భూక్య మోహన్, సీతారాం, సమ్మయ్య, సారక్క, రజిత, శారద, తదితరులు పాల్గొన్నారు.

## 11సంవత్సరాల సుపరిపాలన, వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం



మిడ్జిల్ మే 20,( నిజం చెపుతాం)శుక్రవారం నాడు ఉదయం 08:00 గంటలకు జడ్చర్ల నియోజకవర్గం , మిడ్జిల్ మండలం, కొత్తూరు గ్రామంలో బిజెపి మిడ్జిల్ మండలం అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11సంవత్సరాల సుపరిపాలన, వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి హాజరై నరేంద్ర మోడీ చేపడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శివాజీ, ఎల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**- వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 20(నిజం న్యూస్) నర్సంపేట వాకర్స్ అసోసియేషన్‌లి మరియు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం వరంగల్ జిల్లాలి వారి ఆధ్వర్యంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లిడాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మిని స్టేడియం నర్సంపేట లో లిఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత విశ్రాంతి లభించడమే గాక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని రక్తప్రసరణ మెరుగవుతుందని గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు.... ఈ యొక్క కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సొసైటీ మాధవి, నీరజ్ , సరోజ, యోగ గురువులు సదానందం బాపూజీ , వంశీకృష్ణ బాపూజీ , నరేంద్ర చారి బాబూజీ , డాక్టర్,,భారతి , సింగిరికొండ రజని , దీప్తి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం , స్టేడియం కబడ్డీ ఇన్చార్జి యాట రవికుమార్ ముదిరాజ్ , స్టేడియం రెజ్లింగ్ ఇంచార్జ్ కోచ్ సిరపురపు మహేష్ , నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జగన్ , రవి , చంద్రమౌళి , అశోక్ , రవి , శ్రీనివాస్ , రమేష్ ,



రాజు,శ్రావణ్ , రాము, అశోక్, క్రాంతి, మనోహర్, శ్యాంప్రసాద్, సయ్యద్, ఈక సారమ్మ మరియు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు ,స్టేడియం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మావోయిస్ట్ నేత గాజర్ల రవి కి ఎమ్మెల్యే జిఎస్సార్ నివాళి



గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి, టేకుమట్ల (నిజం చెపుతాం) జూన్ 20: భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం (ఇన్ సెట్ లో గాజర్ల రవి ఫైల్ ఫోటో) శుక్రవారం ఉదయం స్వంత వెలిశాల గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వెలిశాల గ్రామానికి చేరుకుని, గాజర్ల రవి అలియాస్ గణేశ్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..

రామగుండం జూన్ 20, (నిజం న్యూస్) ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి,3,4,5,వ డివిజన్లకు చెందిన ప్రజల కోరిక మేరకు రెండు కోట్లతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్ టి పి సి పట్టణంలో 3,4,5,డివిజన్లకు చెందిన రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకు,మున్సిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్లు,నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.ఎన్ టి పి సి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో నరసాలపల్లి,మల్కాపూర్ జంగాలపల్లి బి.టైప్ కాలనీ,ఎస్ బి ఐ బ్యాంక్ నుండి



నర్రశాలపల్లి వరకు ప్రధాన రహదారి శుక్రవారం రోజున,(కలెక్టర్ అవైలబుల్ ఫండ్)ఎల్నుండి 2 కోట్ల రూపాయల నిధులతో 20 మీటర్లతో ఒక కిలోమీటర్ సి.సి రోడ్లు నిర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలుచచేశారు.రామగుండం నియోజవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ...900 కోట్ల రూపాయలతో రామగుండంలో అభివృద్ధి పనులుచేయడం,కొత్త విద్యుత్ కేంద్రంలో ఏర్పాటుకు ప్రత్యేక చొరవ,రామగుండం నియోజవర్గ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 900 కోట్ల రూ. నిధులతో రోడ్లు డ్రైనేజీలుతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పనుల వేగవంతంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఎన్నికల్లో గెలిచిన కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,సహకారంతో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు పొందుతూ పనులు చేపట్టామని అన్నారు.అదేవిధంగా సింగరేణి మేడిపల్లి,ఓసిపి వద్ద 500 మెగావాట్ల పంప్ హౌస్ తో, జల విద్యుత్ జరిపే యూనిట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వీటితోపాటు, రామగుండం థర్మల్ కేంద్రంలో 1800 మెగావట్ల యూనిట్ ఏర్పాటును మీ అందరి సహకారంతో..కృషి చేస్తున్నారని అన్నారు. కొత్త విద్యుత్ యూనిట్లు ఏర్పాటు జరిగితే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.గత 30 సంవత్సరాల నుండి 3,4,5, వా డివిజన్లకు చెందిన ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగుస్తులకు రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల నానారకాలుగా ఇబ్బంది పడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీను,నన్ను నమ్ముకొని ఓటు వేసి గెలిపించిన తర్వాత నరసపల్లి,మల్కాపూర్, జంగాలపల్లి బి టైప్ కాలనీ,ఎస్బిఐ బ్యాంక్ నుండి,నర్రా శాలపల్లి వరకు ప్రధాన రహదారి కోసం రెండు కోట్లతో సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేయడం జరిగిందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రీ బట్టి విక్రమార్క,ఐటీ శాఖ



మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు సంబంధిత మంత్రివర్యులు సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేద కుటుంబాలకు,బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తా ఉంది. ప్రతి ఒక్కరు కూడా దయచేసి జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోకవర్గం మొదటి స్థానంలో పెట్టాలని ప్రయత్నం చేస్తూ ముందుకు వెళ్తా ఉన్నా.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా,మున్సిపల్ సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పలు వార్డుల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

జడ్చర్ల మే20, (నిజం చెపుతాం కోడుగల్ గ్రామంలో శుక్రవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పంచాయితీ సెక్రటరీ మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ సమక్షంలో ఇండ్ల స్థలాల దెగ్గర ముగ్గులు వేయడం జరిగింది ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ఏం డి మన్నాన్ రామస్వామి గౌడ్ శారదా గౌడ్ కావలి యాద్దమ్మ నాగేష్



సాయి రెడ్డి రాగుమారెడ్డి కావలి నర్సీమ మాజీ ఎంపీటీసీ బాలరాజు గౌడ్ బండ కృష్ణయ్య బండ పుల్లయ్య లక్ష్మారెడ్డి చందర్ జీ శేఖర్ మహేష్ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసినారు

## పసర పోలీసుల వినూత్న ప్రచారం

**- హెల్మెట్ పెట్టుకుని వాహనం నడుపుతున్న వాహన దారున్ని సన్మానించి వాటర్ బాటిల్ అందజేస్తున్న ఎ ఎస్సై కాంతారావు**

**- హెల్మెట్ ధరించే విషయంలో పసర పోలీసుల వినూత్న ప్రచారం**

గోవిందరావుపేట ప్రతినిధి జూన్ 20(నిజం చెబుతాం)పై అధికారుల ఆదేశానుసారం పసర ఎస్సై కమలాకర్ సూచన మేరకు ఎ ఎస్సై కాంతారావు తన సిబ్బంది తో పసర సమీపంలో జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలనే కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే పదిమంది వాహనదారులను శాలువతో సన్మానించి వాటర్ బాటిల్ అందజేశారు ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనాలు నడిపేవారు తప్పకుండా



హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించబడుతుందని వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పసర పోలీసులు శ్రీనివాస్ నాయక్ టి ఎస్ ఎస్ పి పోలీసులు పాల్గొన్నారు

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన చైర్మన్

జడ్చర్ల మే 20, (నిజం చెపుతాం)పురపాలక పరిధిలోని 14 వ వార్డు హనుమాన్ స్ట్రీట్ లో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ 4 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణపు పనులను ఈరోజు పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చల శ్రీను,నాయకులు కోనేటి నరసింహులు,రమేష్,కృష్ణమోహన్ (బుజ్జి)పరమటయ్య, కోనేటి మురళి,శ్రీకాంత్, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారులి



## ఇల్లెందులో జరిగే భారీ కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయండి,

**- కాంగ్రెస్ మండల నాయకుల పిలుపు.**

గార్ల, జూన్ 20, నిజం న్యూస్:- జూన్ 21న, ఇల్లందు పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధినేత, వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దనియాకుల రామారావు, పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక వర్థక సంఘ భవనంలో శుక్రవారంనాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియకుల రామారావు అధ్యక్షత న జరిగిన పత్రికా సమావేశంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, గార్ల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత మొట్టమొదటి సారి ఇల్లందు నియోజకవర్గ గడ్డపై నిర్వహిస్తున్న



కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ బహిరంగ సభకు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథులుగా మరియు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన నున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మలోత్ వెంకట్ లాల్, జిల్లా నాయకులు గంగవత్ రాంసింగ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,కరెంట్ శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అందనాల రాజీవ్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు,యువజన నాయకులు యాకుబ్ పాషా, లెనిన్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యగ్నేష్ విరాట్ హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

జడ్చర్ల మే 20 (నిజం చెపుతాం) మున్సిపల్ పరిధిలోని నేషనల్ హైవే పై నూతనంగా ప్రారంభించిన యగ్నేష్ విరాట్ హెూటల్ కార్యక్రమానికి జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత హాజరై హెూటల్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక ,కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్ గౌడ్,నాయకులు కోనేటి నరసింహులు, రామ్మోహన్, బి కే ఆర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న అనుబంధ ఆలయాలను సందర్శించిన ఈఓ రాధా బాయి

వేములవాడ,జూన్ 25,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయాలైన శ్రీ బద్దీ పోచమ్మ అమ్మవారి ,శ్రీ భీమేశ్వర స్వామి ,శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాలను ఈరోజు ఈఓ సందర్శించి బద్ది పోచమ్మ గుళ్లో రాబోయే ఆషాడమాసం పట్టణ వివిధ కుల సంఘాలు జరపబోయే బోనాల



పండుగ జాతర అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణ అధికారి గోవిందు అశోక్ కుమార్, అనుబంధాలయాల పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

# అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

**- టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి కి మొక్క ఇచ్చిన**
**- హరిత మిత్ర అవార్డు గ్రహీత. ధైద వెంకన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం "ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ" ఆధ్వర్యంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు ధైద వెంకన్న టౌన్ సిఐగా బాధ్యతలు తీసుకున్న గట్ల మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి వారికి కుండీలో పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వెంకన్నమాట్లాడుతూ,అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీని కోసం అందరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా చేసినట్లు అయితే వర్షాలు సకాలంలో కురుస్తాయని అన్నారు. అలాగే ప్రతి ఇంటిలో రెండు ఇంకుడు గుంతలు



నిర్మించుకోవాలని తెలిపారు ఇలా చెయ్యడం వల్ల భూగర్భ జలాలల్లో సమృద్ధిగా నీరు అధికంగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్. విలేకర్లు పాల్గొన్నారు.

# ట్రెంచ్ ఏర్పాటు చేసి, చెరువు శిఖం భూములను కాపాడండి.

**- వామపక్ష నాయకుల డిమాండ్.**

గార్ల, జూన్ 20, నిజం న్యూస్: - గార్ల మండలం సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో యుద్ధ ప్రతిపాదికన సర్వేలు చేపట్టి బౌండరీ హద్దులు,ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గార్ల పెద్ద చెరువులో కబ్జా కు గురౌతున్న చెరువు శిఖం భూములను కాపాడాలని, బౌండరీ హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం, సిపిఐ పార్టీల అధ్వర్యంలో స్దానిక తహాశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం అందోళన నిర్వహించారు. అనేక సంవత్సరంల నుండి 766 సర్వే నెంబర్ లో చెరువు శిఖం భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని ఆయకట్టు రైతుల కు అన్యాయం చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. చెరువులలో బావులు తీసి,విద్యుత్ మోటార్ లు అమర్చి వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వామపక్ష నాయకులు అన్నారు. డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు




అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి,చింత ఎల్లయ్య, భాగం లోకేశ్వరావు, జక్క సత్యం,అలవాల రామకృష్ణ,కుంట రామకృష్ణ,ఎస్.నాగరాజు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# రైతు భరోసా పథకంలో జిల్లాలో 1 లక్ష, 93 వేల 851 మంది రైతులకు నిధుల మంజూరు.

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్).శుక్రవారం కలెక్టరేట్లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏలు శ్రీనివాసరావు, మురళిలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులకు రైతు భరోస పథకం క్రింద 2025 వానాకాలం సీజనుకు గాను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అనగా తేది 20.06.2025 రోజు వరకు అందించిన పెట్టుబడి సహాయం ఎకరానికి 6000/- చొప్పున %=౦%. 202.49 కోట్లు, 1,93, 851 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. దీనిలో 22108 మంది ఆర్ ఓ ఎఫ్ ఆర్, రైతులకు 30.24 కోట్లు రూపాయలు పెట్టుబడి సహాయం అందించడం జరిగింది. ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం %-% రైతులకు




సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలుకు సక్రమంగా వినియోగించుకోవడానికి అందించడం జరిగిందన్నారు,

# ఇందిరమ్మ ఇల్లుతో పేదింటి కల నెరవేరింది

**- జిల్లాప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు**

గూడూరు ప్రతినిధి జూన్ 20 నిజం చెబుతాం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు. లబ్ధిదారులు మహమ్మద్ యాకూబ్ పాషా మన్సురా ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు ఎంపీడీవో వీరస్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్ చంటి స్వామి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మండల రామచంధ్రు. దివ్య వెంకన్న. ధరావత్ కిషన్.మండల నాయకులు పేరాల సురేందర్. మండల శ్రీను. మాజీ వార్డు మెంబర్ సుధాకర్.



మటన్ కుమార్. భువనే శోభన్. దోమ ఉపేందర్. చాంద్ పాషా. హుస్సేన్. కోరి ఐలయ్య. కాంటాచారి. మండల ఉపేందర్. రాచర్ల నాగయ్య. పద్యం ఉపేందర్. తవ్వల వెంకన్న.యూత్ నాయకులు బెజ్జం మధుకర్. ఆరకాల కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు..

# మానుకోట పట్టణంలో నూతన అధ్యాయం సృష్టిస్తున్న సిఐ

**- పట్టణంలో అస్తవ్యస్తమైన వ్యవస్థను సరిదిద్దే క్రమంలో సీఐ మహేందర్ రెడ్డి.**
**- పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి చర్యలు గైకొంటున్న సీఐ.**
**- వర్తక సంఘాలను, రోడ్లపై వ్యాపారాలు చేసే ఇతర వ్యాపారస్తులను పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిచి వారికి కౌన్సిలింగ్ చేస్తున్న సీఐ.**
**- పట్టణంలోని బ్యాంకులు ఇతర వాణిజ్య, వ్యాపార వర్గాల షాపుల ముందు అనుమానిత వ్యక్తులే కానీ, రోడ్ సైడ్ వ్యాపారం చేసేవారే కానీ పెట్టనీయకుండా చూసుకోవాలని కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ.**
**- కొత్త బజారులోని పలు ఏరియాలకు కాలినడకన తిరుగుతూ పరిస్థితులను గమనిస్తూ వారి కి సలహాలు, సూచనలు ఇస్తున్న పట్టణ సీఐ.**
**- పట్టణ సీఐగా కొత్తగా చార్జి తీసుకున్న సిఐ మహేందర్ రెడ్డి నూతన వరవడిని చూసి సిఐ అంటే ఇలా ఉండాలి అని వారి అభినందనలు తెలియజేస్తున్న వ్యాపార వర్గాలు ప్రజలు.**
**- వ్యాపారస్తుల కు,ప్రైవేట్ సంస్థలకు, బ్యాంకర్లకు, అపార్ట్మెంట్ వాసులకు వారి యొక్క సీసీ కెమెరాలు పనిచేయని ఎడల వెంటనే రిపేర్ చేయించుకుని అమర్చుకోవాలని సిఐ సూచించారు.**
**- ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీసు అంటూ పట్టణంలో ఎక్కడైనా అనుమానితులు అనిపించిన వెంటనే మా దృష్టికి తీసుకురావాలి సీఐ తెలిపారు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం న్యూస్)ఇటీవల మహబూబాబాద్ పట్టణానికి కొత్తగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి తనదైన మార్క్ ను చూపిస్తున్నారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య వర్గాల వారిని టౌన్ పోలీస్ స్టేషన్ పిలిపించి వారి సమస్యలు తెలుసుకుంటూ, తమ తమ వ్యాపార దుకాణాల ముందు ఎలాంటి ఇతర వ్యాపారాలు చేసుకునే వారికి ఉండనివ్వకుండా చూడాలని, పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే సంబంధిత పోలీసులకు తెలియజేయాలని, పట్టణంలో అస్తవ్యస్తంగా తయారైన ట్రాఫిక్ ను సరిదిద్దడంలో నడుం బిగించిన సీఐ. పట్టణంలో సీసీ కెమెరాలు ప్రతి దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార వర్గాల వారిని కోరారు. కాలినడకన వ్యాపార వాణిజ వర్గాల వారితో కలిసి నడుస్తూ పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించారు. కొత్తగా వచ్చిన సిఐ మహేందర్ రెడ్డి వచ్చి రాగానే వేను వెంటనే కార్యరంగంలోనికి దిగారు. మొట్టమొదటిగా స్థానిక పాత్రికేయులను ఆహ్వానిస్తూ పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. తదుపరి పట్టణంలో ఉన్న సమస్యల గురించి తెలుసుకుంటూ సంబంధిత వాణిజ్య, వ్యాపార వర్గాల వారిని పిలిపించుకొని వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి సలహాలను కూడా వింటూ, పట్టణంలోని పరిస్థితులను సరిదిద్దే క్రమంలో నిమగ్నమైన సిఐ మహేంద్రరెడ్డి. పట్టణంలోని బ్యాంకుల వద్ద కొన్ని కూడల్ల వద్ద రోడ్డు రోమియోలు, అసాంఘిక వ్యక్తులు గుమి కూడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతామని పాత్రికేయులకు వివరించారు. వచ్చి రాగానే పట్టణంలోని పరిస్థితులను ఆకలింపు చేసుకుంటూ వాటికి సరియైన చర్యలు తీసుకుంటూ ప్రజలలో తనదైనముద్రను వేస్తున్న పట్టణ సీఐ మహేందర్ రెడ్డి.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిపేదలను ఆదుకోవాలని డిమాండ్ చేసిన చెక్క వెంకటేష్

ఆలేరు జూన్ 20 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండలం సమావేశం చౌడబోయిన కనకయ్య మండల కార్యదర్శి సిపిఐ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ అర్హులైన పేదలకు,నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయాలని,పేదలని ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ పేదలకు ఎలాంటి లబ్ధి చేకూర్చడం లేదని వెంటనే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్,పొన్నబోయిన రవి,గొట్టిపాముల శ్రీనివాస రాజ్,మాటూరి జానమ్మ,బొడ్డు ఆంజనేయులు,మల్లయ్య,తెడ్డు ఆంజనేయులు,దార



ఓదయ్య,సరళ,పూలమ్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట



**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన**

చందుర్తి జూన్ 20(నిజం న్యూస్):ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మినీ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు...మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడోపల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు..వేములవాడ లో ఆగిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్ల లో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తైందన్నారు.. ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు... క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగి%శీ%దన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.వ సేన రెడ్డి మాట్లాడుతూ తన స్పోర్ట్స్ చైర్మన్గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారు.. వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గం లో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి. గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు.. వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు... రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయనున్నట్లు తెలిపారు..

# సి.ఎం రిలీఫ్ ఫండ్ ను చెక్ లను అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు జూన్ 20 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని 7వ వార్డులోని బిరు మాధవి సాయి కుమార్ కు రూ.60,000/- సి.ఏం. రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ %శ్రీ%,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందించడం జరిగింది.దీనికి సహకరించిన ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్ కు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎంపీపీ అశోక్,ఆరే ప్రశాంత్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కాసుల భాస్కర్,కల్వకుంట్ల లోకేష్,జూకటి సంపత్,కంసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జూన్ 20,(నిజం చెబుతాం)వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహొత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. వెంట ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

## - నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన న్యాయవాదులు



వేములవాడ,జూన్ 20,(నిజం చెపుతాం)హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ క్యాషియర్ పి. నారాయణ ను కొంతమంది వ్యక్తులు కిడ్నాప్ చేసి అమానుషంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు విధుల ను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, కిషోర్ రావు, పురుషోత్తం, పెంట రాజు, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పిల్లి మధు, జంగం అంజయ్య, మాదాసు దేవయ్య, కమటం అంజయ్య, గోగికారి శ్రీనివాస్, నాగుల సంపత్, గొంటి శంకర్, సుంకపాక నవీన్, నడిగట్ల హరికృష్ణ, భీమా మహేష్, కనికరపు శ్రీనివాస్, జెట్టి శేఖర్, మారుమొఖం అనిల్ కుమార్, పొత్తూరు మల్లేష్, గుజ్జే మనోహర్, వడ్లకొండ శ్రీకాంత్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 20 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయి జూనియర్ కళాశాలలో చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ను ఆదేశించారు. పాఠశాలలో గత సంవత్సరం ఎంత మంది ప్రవేశాలు తీసుకున్నారు? ఈ విద్యా సంవత్సరంలో ఎంతమంది కొత్తగా ప్రవేశాలు తీసుకున్నారో వివరాలు అడిగారు. పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసిల్దార్ చాంద్ పాషా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తిప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

వేములవాడ,జూన్ 20,(నిజం చెబుతాం)తిప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఈ విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో 13 మంది పిల్లలు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకి ఆటపాటలతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడడమే మా పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన మాటల్లో వివరించడం జరిగింది అనంతరం ఎంఈఓ బన్నాజీ ఉపాధ్యాయులందరినీ పేరుపేరునా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బన్నాజీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ూ%. శ్రీనివాస్ అమరేశ్వరి,పద్మ,వనజ మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



# దోమల నివారణకు చర్యలు ..





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 20 (నిజం చెపుతాం)ఫ్రై డే – డ్రై డేలో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. డ్రై డే రోజు పాటిస్తున్న విధానాలను, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అంశాలను ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ, చికన్ గునియా కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో తిరిగి దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో, ఇంటి పై కప్పు పై పాత టైర్లు, కుండలు, సీసాల్లో నిలువ నీరు ఆగకుండా నీరు పారవేయాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాత టైర్లు, పాత బకెట్లు, సీసా మూతలు, మూతల్లేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షల్లు చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. డెంగ్యూ , చికెన్ గునియా కేసులు నమోదు కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆత్మకూరు స్టేడియం గ్రౌండు లో ఓపెన్ జిమ్ స్టేడియం గ్రౌండు లో ప్రజలకు వ్యాయామానికి ఉపయోగపడే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు.

# తాడిపర్తిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 20 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపరిచి,పేదింటి కల నెరవేర్చిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన తాడిపర్తి గ్రామ ప్రజలు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినఇందిరమ్మ ఇండ్లకు గ్రామంలో 26 మందికి ప్రొసీడింగ్స్ రావడం సంతోషంగా ఉంది అనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలియజెసారు. ఒకొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది అనీ తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల హయాంలో ప్రజలను మోసం చేసిందని ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదు. పిలిస్తే పలికే మన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజనాయకుడు.ఇళ్లు రానివాళ్ళ నిరాశ చెందవద్దని రెండో విడతలో మన గ్రామానికి మరో 20 నుండి 40 ఇల్లు వస్తాయని, ప్రతి పక్షనాయకుల మాటలు నమ్మవద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఈరోజు ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది.అదేవిధంగా గ్రామానికి 26ఇందిరమ్మ ఇండ్లమంజూరుకు సహకరించిన గోపాల్పేట్ మండల ఇన్చార్జ్ సత్యశిలా రెడ్డి కి అదేవిధంగా మాజీ సర్పంచ్ లోకారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు.కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ గారు కాంగ్రెస్ పార్టీనాయకులు గంధం వంశీకృష్ణ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఉప్పరి శంకరయ్య,మంగలి కొండమ్మ, గొల్లనాగశేషయ్య,ముచ్చుమారివెంకటయ్య, ముచ్చుమారి రాములు, సామేలు, బోధని నవీన్, కటికే శ్రీనివాసులు, చుక్క గోవిందు, నడిమింటి కురుమూర్తి మరియు లబ్ధిదారులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# యోగ ద్వారా జీవన విధానంలో మార్పులు

మచిలీపట్నం, జూన్ 20,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా ఎంతో అవసరమని,జీవన విధానంలో మంచి మార్పులు రావటానికి యోగా ఉపయోగ పడుతుందని కృష్ణా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య పేర్కొన్నారు.ఆంధ్ర యోగసభ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రామకృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా పై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి కలగడం,ప్రజలు యోగాను నేర్చుకోవటం మంచి మార్పులకు శుభ సూచనలు అని అన్నారు.యోగ అనేది భారతీయ మూలాలలోనే ఉందని,మన పరమ ఋషులు ఏనాడో యోగా గురించి వివరించటం జరిగిందని చెప్పారు.అటువంటి యోగా నేడు ప్రపంచానికే మార్గదర్శకంగా మారటం అర్షనీయమని అన్నారు.యోగా ద్వారా మానసిక ఆనందం తో పాటు,మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు.నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు యోగా చేయటానికి సిద్ధమవ్వటం మన దేశానికే గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ, యోగ సభ ప్రతినిధులు ఘంటసాల గుర్నాథ బాబు,మద్దాల చింతయ్య,రామిసెట్టి దుర్గాప్రసాద్,యర్రా జగన్మోహన రావు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగ సాధకులు పలు ఆసనాలు వేసి యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.



# ఎంపీ సానా సతీష్ బాబు 10వ ప్రజాదర్బార్ కి వినతుల

కాకినాడ, జూన్ 20(నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం 10వ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 21 వినతులు స్వీకరించి వాటిలో 3 వ్యక్తిగత వైద్య అర్జీలను అప్పటికప్పడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, డి ఆర్ యు సి సిమెంబెర్ ముత్యాల అనిల్,లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి, పి ఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్వోలకు ఉత్తమ సేవా పురస్కారాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూన్ 20..నిజం చెపుతాం న్యూస్...రెవిన్యూ డే సందర్భంగా శుక్రవారం రామచంద్రపురం పట్టణం రెవిన్యూ ఆఫీసులో ఎం.ఆర్.ఓ.బండి మృత్యుంజయరావు ఆద్వర్యంలో, ప్రజాసేవలో– దశాబ్దాల రెవిన్యూ వ్యవస్థ అనే పేరుతో రెవిన్యూ డే 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలురువురు వి.ఆర్.ఓ లకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న హసన్ బాద గ్రామ వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబుని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ... విధి నిర్వహణలో సత్తిబాబు పలువురికి ఆదర్శమన్నారు.




# పీ.డీ.ఎస్.యూ,జై భీమ్ సైనిక్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 20..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..నిజం చెపుతాం న్యూస్..పి.డి.ఎస్.యు, జై భీమ్ సైనిక్ సంఘం సంయుక్తంగా గురువారం రామచంద్రపురం స్థానిక వైయస్సార్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన ఉచిత,డెంటల్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ, పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు జై భీమ్ సైనిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ రాజు, పీ డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పేర్కొన్నారు. కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ పూర్ణ,సుబ్రహ్మణ్యం, సిబ్బంది కొండలరావు, విజయ్ ద్రాక్షారామ హ్యాపీ డెంట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ పిల్లి వినయ్ కుమార్, డాక్టర్ కె.సుధ కిరణ్, సిబ్బంది శ్రీనివాస్, కె. మౌనిక పేషంట్లకు వైద్య సేవలు అందించారు. కంటికి సంబంధించి వందమంది పైగా, డెంటల్ 50 మందికి మంది పైగా పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తండ్రి, టిడిపి సీనియర్ నేత వాసం శెట్టి సత్యం ఈ వైద్య శిబిరం ప్రారంభించారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, శ్రీధర్, ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, తెలుగు యువత రాష్ట అధ్యక్షుడు ఏ. రిశ్వంత్ రాయ్, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు యు.శివ, జనసేన నాయకులు నల్లా వెంకటేష్, గిరి ,భీమ్ సైనిక్ నాయకులు పి.రాజ్ కుమార్ , మెడికల్ రిప్రజెంట్ మర్రి ప్రసాద్, అరోగ్య సురక్ష మెడికల్ షాపు కరీం, జమాతే ఇస్లాం హిందూ శాఖ అధ్యక్షులు హహ్మద్ అలీష, టీడీపి సీనియర్ నాయకులు పంపిన శ్రీను, ఎల్లారి యేసు దాసు, తదితరులు పాల్గొన్నారు.



# కోలాహలంగా మంత్రి జన్మదిన వేడుకలు...

మచిలీపట్నం, జూన్ 20,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు.తెల్లవారు జామున నుండే పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొల్లురవీంద్ర ఇంటికి వెళ్లి పుట్టిన రోజు శుభ్కాంక్షలు తెలిపారు.అంతే కాకుండా భారీ ఎత్తున టపాసులు కాల్చి సందడి చేసారు.జానసేనా,బిజెపి నాయకులు, కార్యకర్తలు సైతం తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.కార్యకర్తలు భారీగా ఏర్పాటు చేసిన కేక్ ను మంత్రి కొల్లు రవీంద్ర కట్ చేసారు.అలాగే పట్టణంలో పలు చోట్ల టిడిపి నాయకులు కొల్లురవీంద్ర పట్టిన రోజు పురస్కరించుకొని పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు.పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఏడాది పాలనలో కాకినాడకు ఏం చేసారో చెప్పాలి



**- సిపిఎం డిమాండ్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) జూన్ 20: -రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు విడివిడిగా సంబరాలు చేసుకున్న నేపథ్యంలో ఏడాది పాలనలో కాకినాడ నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కూటమి పెద్దలు ఏమి చేసారో ప్రజలకు చెప్పాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం సుందరయ్య భవన్లో సిపిఎం నగర నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. తల్లికి వందనంలో నిబంధనల వల్ల చాలా మంది అనర్హులుగా మిగిలి పోయారన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పగల గొట్టాలని లోకేష్ గతంలో పిలుపు ఇచ్చారని, నేడు గుట్టుచప్పుడు కాకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, స్కీం వర్కర్లకి జీతాలు పెంచలేదని, మరొక ప్రక్క ప్రభుత్వ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఏడాది కాలంలో కాకినాడ నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కూటమి పెద్దలు ఏమి చేసారో ప్రజలకు చెప్పాలన్నారు. నగరంలో యువత ఉపాధి కొరకు పట్టా, పొట్ట చేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ వైఖరి వల్ల కాకినాడ పోర్టులో ఎగుమతి, దిగుమతులు తగ్గిపోయి అనేక మంది ఉపాధి కోల్పోతున్నారని గమనించాలన్నారు. గత రెండేళ్లుగా కాకినాడ నగర పాలక సంస్థకు పాలకవర్గం లేదన్నారు. నగరంలో త్రాగునీరు సమస్య పరిష్కారానికి జగన్నాథపురంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి ఏమైనా నిధులు రాబట్టారా, చాలా కాలంగా సాగుతున్న నగర పాలక సంస్థ కార్యాలయ నిర్మాణానికి నిధులు సాధించారా చెప్పాలన్నారు. నగరంలో పారిశుధ్య కార్మికులకు పెరిగిన పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని పెంచడానికి, ముంపు సమస్య, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. కొమరగిరి ఇళ్ళ నిర్మాణం పూర్తి కాలేదు, అక్కడి స్థలాలు ఏమి చేస్తారు, నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన టిడ్కో గృహాలు పూర్తి చేయడానికి చేస్తున్న కృషి ఏమిటో చెప్పాలన్నారు. నగరంలో 36 బ్రాందీ షాపులు టైమింగ్స్ లేకుండా నడుస్తున్నాయని, ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీ షాపులు తొలగించాలని సిపిఎం కోరినా ప్రభుత్వ పెద్దల స్పందన లేదన్నారు. దుమ్ములపేట, ఏటిమొగలలో మున్సిపల్ హైస్కూల్స్, మరొక రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నగరంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్య సేవల మెరుగుదలకు ఆసుపత్రి పడకల స్థాయిని కనీసం 2500కి పెంచాలన్నారు. జగన్నాథపురం ఉప్పుటేరుపై 3వ వంతెన నిర్మాణం, నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాల్సి ఉందన్నారు. జిజిహెచ్ సమీపంలో మరొక అన్న క్యాంటీన్ అవసరమన్నారు. సిటీ ఎమ్మెల్యే సీఎంకి నగర సమస్యలపై వినతిపత్రం సమర్పించడం అభినందనీయమని, అయితే ఏడాది కాలంలో నగరానికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలు నగర ప్రజలకు తెలియాలన్నారు. నగరంలో ఉన్న లోక్ సభ, రాజ్యసభ సభ్యుడు నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఏడాది కాలంలో ఏమి చేసారో చెబితే బావుంటుందన్నారు. నగరంలో సమస్యలు పరిష్కారం అవుతూ, అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రజలే సంబరాలు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి పెద్దలు నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. పలివెల వీరబాబు, కె సత్తిరాజులతో పాటు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆదర్శ మహిళ నారా భువనేశ్వరి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 20 :-మహిళా లోకానికి నారా భువనేశ్వరి ఆదర్శంగా నిలిచారని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి,ఫౌండేషన్ ప్రత్తిపాడు అధ్యక్షులు కడప జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాలలో నారా భువనేశ్వరి పేరు మీద ప్రత్యేక పూజలు మరియు సర్వమత ప్రార్ధనలు జరిగినాయి. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు జిల్లా మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ భారీ ఎత్తున కేక్ కట్ చేసి పేదలకు లడ్డూలు పంపిణీ చేశారు. అనంతరం కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ మహిళా అధ్యక్షురాలు మరియు అడపా జగదీష్ కుమారుడు అడపా జితేంద్ర శివప్రసాద్, పలివెల లక్ష్మి రాజ్ ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 1120 రోజు పేదలకు భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పర్చిన 200 ఐదు కేజీల బియ్యం బస్తాలు, చీరలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ నారా భువనేశ్వరికి రాష్ట్ర కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా వివిధ సేవా కార్యక్రమాలు జరిగాయన్నారు. చంద్రబాబునాయుడు కొన్ని శక్తులు వల్ల లేనిపోని కేసులలో జైలు పాలైనప్పుడు భువనేశ్వరి ధైర్యంగా పోరాడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారన్నారు. చంద్రబాబునాయుడు బయటకు రావడంలో ఆవిడ కృషి వెలకట్టలేనిదన్నారు. అదే విధముగా ఇటు వ్యాపార సంస్థలో ఇటు గృహిణిగా ఇటు రాజకీయంలో భర్తకు తోడుగా అనేక విధాలుగా రాణిస్తున్న భువనేశ్వరి మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ అడపా జగదీష్ కర్రీ వీరబాబు ఎం సలీం చంద్రశేఖర్భారీ ఎత్తున మహిళా మణులు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది

**- సర్వసభ్యసాధారణ సమావేశం-ఎంపిపి తేతలి సుమ**

**- అధికారులందరూ తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి ఎంపిపి**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూన్ 20: తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండల ప్రజాపరిషత్ కార్యలయంలో శుక్రవారం సర్వసభ్యసాధారణ సమావేశం నిర్వహించారు. ఈసమావేశం మండల అధ్యక్షురాలు తేతలిసుమ అధ్యక్షతన ఎంపిడివో శ్రీనివాస్ నిర్వహించారు. ఈసమావేశంలో మండలం లోని అన్ని శాఖల అధికారులు పాల్గొని మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వం గ్రాంటు పొందిన పనుల వివరాలు తెలియజేసారు. అలానే మండలంలోని గ్రామాలులో గల సమస్యలును ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కారం చేస్తామని సంబంధింత అధికారులు తెలియజేసారు. శనివారం అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ప్రజాప్రతినిధులు,అధికారులు తప్పకుండా యోగా కార్యక్రమంలో పాల్గొనాలిని ఎంపిడివో శ్రీనివాస్ సూచించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షురాలు తేతలి సుమ మాట్లాడుతూ ప్రజలుకు అధికారులు అందరూ అందుబాటులో ఉండాలిని,ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం వలన ప్రజలుకు అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండి వాటిని వివరించి,వారికి ఎమైన సమస్యలు ఉంటే పరిష్కారించాలిని,సచివాలయ అధికారులు,సిబ్బంది ఎక్కడికైన వేళ్ళితే ఖచ్చితంగా సచివాలయంలో పుస్తకంలో నమోదు చేసి వేళ్ళేలా సూచనలు ఇవ్వాలిని తెలియజేసారు. మనందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా ఆమె అధికారులు సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో



కృష్ణ,ఎంపిడివో శ్రీనివాస్ ,ఎంపిపి తేతలి సుమ,వైస్ ఎంపిపి,జేడ్పీటిసి సభ్యురాలు,మండల అధికారులు,ఎంపిటిసీలు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

కాకినాడ, జూన్ 20 (నిజం ప్రతినిధి):ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని, మారుతున్న కాలానుగుణంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కేఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి ఇతర అధికారులతో కలిసి తోట సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమా వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైనదన్నారు. ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాలను తీర్చే విధంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో అందించాలన్నారు. పేద,



సామాన్య ప్రజలకు అత్యంత చేరువగా రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బందికి సంబంధించి తన దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ..గత 2024 నుంచి జూన్ 20న రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. భూమి ఉన్నంతవరకు రెవెన్యూ శాఖ ఉంటుందని, పుట్టుక దగ్గర నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తుందన్నారు. స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న బ్రిటిష్ పాలకులు బోర్డ్ ఆఫ్ రెవెన్యూను ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న ప్రభుత్వ



సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ శాఖలో జరిగిన మార్పులకు అనుగుణంగా వివిధ నూతన అంశాలు, చట్టాలపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనాథ్ రావు, జిల్లా ఏపీజీఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.జగన్నాథం, వీఆర్వో అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నారావు, జిల్లా వీఆర్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బులు, జిల్లా ఆఫీస్ సబార్డినేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.చినపాపారావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్, వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు జూన్ 20: జిల్లా కలెక్టరేట్లో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిపాలనా అధికారి ఎం. బి. అప్పారావు అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కలెక్టరేట్ కో ఆర్డినేషన్ విభాగం సూపరిండెంట్ సి. హెచ్. తిరుమల రావు మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ సేవలను సక్రమంగా అందించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు సిబ్బందిపైనే ఉందన్నారు. ప్రజలకు రెవెన్యూ శాఖ తల్లివంటిదని అన్నారు. ప్రజలకు జననం నుండి మరణం వరకు సేవలందిస్తామన్నారు. ఎన్నికలు, విపత్తులు, తుఫానులు, వరదులు సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడతామన్నారు. రిటైర్డ్ ఎస్డీసి టి. అప్పారావు మట్లాడుతూ 1786 జూన్ 20 ఈస్టిండియా కంపెనీ రెవెన్యూ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ సేవల ఆవస్యకతను గుర్తించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేశించిందన్నారు. రెవెన్యూ శాఖ సహకారం అన్ని శాఖలకు అవసరం ఉంటుందన్నారు. రెవెన్యూ సేవలు మైదానాని కి



గిరిజన ప్రాంతానికి భిన్నంగా ఉంటుందన్నారు. నిరక్షరాస్యులైన గిరిజనులకు సేవలందించడం గొప్ప విషయమన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు ప్రజలకు అందిస్తున్న వివిద రకాల దృవ పత్రాలు వారికి జీవిత కాలం గుర్తుండేలా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఈశ్వరావు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్టుమెంటు ప్రభుత్వానికిహృదయం వంటిదన్నారు. రెవెన్యూ డిపార్టుమెంటు నిరంతరం ప్రజలకు సేవలందిస్తుందన్నారు. ఏజెన్సీల పనిచేయడం మంచి




గుర్తింపుతోపాటు ఉద్యోగం సంతృప్తి కంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ నాగరాజు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి పి. పోలరాజు, రిటైర్డ్ ఆర్ ఐ శ్రీహరి, డిటి రామ్మూర్తి, కలెక్టరేట్ సిబ్బంది, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ కు 43 వినతులు

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు జూన్ 20: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేధికకు (పిజి ఆర్ ఎస్ ) 43 ఫిర్యాదులు అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారులను ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల సౌకర్యం, భూ సమస్యలు, రేషన్ కార్డులు, విద్యుత్తు సదుపాయల కోసం వినతులు అందాయి. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ గులుగొండ గ్రామస్తులు కిల్లో విన్ని, కిల్లో ఆనందరావు, కిల్లో మోహనరావు తదితరులు నూతనంగా నిర్మించుకున్న గృహాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం దారెల పంచాయతీ డింబుగూడ గ్రామానికి చెందిన వారు మెంబరు రాజేశ్వరి తమ గ్రామానికి సిసి రోడ్డు, తాగునీటి పథకం మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాడేరు మండలం దేవాపురం పంచాయతీ అంటిలోవ గ్రామానికి చెందిన పి. నూకరాజు తల్లికి వందనం మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం



బూదరాళ్ల పంచాయితీ కిండంగి గ్రామానికి చెందిన ఎస్. కుసుమ ఇంటి నివాస స్థలం, రేషన్ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తును అంద జేసారు. జి. మాడుగల మండలంలోని 17 పీసా కమిటీలకు సమావేశాలు నిర్వహించు కోవడానికి ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని జి.మాడుగుల పీసా కమిటి మండల అధ్యక్షులు లకే రామకృష్ణ దరఖాస్తులో పేర్కొన్నారు. చింతపల్లి మండలం లోతుగెడ్డ గ్రామంలో పశువులను విచ్చల విడిగి వదిలి వేయడం వలన పంటలు ధ్వంసం చేస్తున్నాయని, రోడ్డు మీద అడ్డంగా ఉండటం వలన పడుతున్నారని వాహన చోదకులు ఇబ్బందు పశువులను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని సి. హెచ్. మధుబాబు, ఎస్. సత్యారావు తదితరులు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, ట్రాన్స్ కో ఎస్. ఇ . జి. ఎన్. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్ భాషా, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు లింగాల రాజా రవికుమార్, డా. సృజన తదితరులు పాల్గొన్నారు.